



మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

కార్పొరేట్ కాదు రైతు వ్యవసాయం కావాలి

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- జిల్లా మహాసభలు ప్రారంభం

ప్రజాశక్తి - కోడుమూరు

దేశంలో, రాష్ట్రంలో కార్పొరేట్ వ్యవసాయం కాదని, రైతు వ్యవసాయం కావాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి బి.వెంకట్అన్నారు. శనివారం కోడుమూరు సంత మార్కెట్ లో వ్యవసాయకార్మిక సంఘం కర్నూలు జిల్లా 12వ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో వెంకట్మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం మూడు నల్లచట్టాలనుతెచ్చి వ్యవసాయ రంగాన్ని, కార్పొరేట్శక్తులయిన అంబానీ, ఆదానీలకు, కట్టబెట్టాలని చూసిందని అన్నారు. దేశావ్యాప్తంగా రైతుల ఉద్యమాన్ని చూచి నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నారని అన్నారు. అటువంటి మోడీకి రాష్ట్రంలో ఎపి రాష్ట్ర ముఖ్యమంత్రి మద్దతు నిస్తున్నాడని, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ కూడా ముఖ్యమంత్రి పదవులకోసం మోడీ, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నించకుండా భజన చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంమగా అమలు చేయడం లేదని, 200 పని దినాలు కల్పించడంలేదని అన్నారు. దాని ఫలితంగా కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో, వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్నారని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలేక, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతును, వ్యవసాయాన్ని కాపాడాలి, ఉపాధి హామీ పనులు కల్పించాలన్న తీర్మానాలతో మహాసభలో చర్చిస్తారని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున, ఎర్ర జండాకు మద్దతుగా నిలిచి మా పోరాటాలకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీలు వలసలు పోతుంటే, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సాక్షాత్తు, జిల్లాలో ఆలూరు నియోజకవర్గంలో, మంత్రి, రైతుల భూములను లాక్కున్నారని అన్నారు. జిల్లాలో రైతులకు కంపెనీలు నకిలీ ప్రత్తి విత్తనాలు అమ్మి మోసపోయినా, నష్టపోయినా కంపెనీలపై జగన్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. వ్యవసాయాన్ని కాపాడుతానని, చెప్పిన జగన్ రైతులకు సాగు నీరు ఇవ్వకుండా, గిట్టు బాటు ధరలు కల్పించ ప్రైవేట్టు కంపెనీలకు మద్దతిస్తున్నారన్నారు. వేదవతి, రిజర్వాయర్, ఆర్డిఎస్, కాలువల, నిర్మాణం చేపట్టడంలేదని అన్నారు. ప్రాజెక్టులు కట్టి సాగునీరు, ఇవ్వలేని, జగన్ రైతు సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్నాడని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున ఉద్యమించి, కేంద్ర, రాష్ట్ర రైతు వ్యతిరేక విధానాలుకు, వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఈ మహాసభలా ద్వారా తెలియజేయాల్సి ఉందని అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు గీతాలను పాడి సభను ఉత్తేజ పరిచారు. సభకు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లింగన్న సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో, వ్యకాస జిల్లా ప్రధానకార్యదర్శికెవి.నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వీరశేఖర్, ఆహ్వాన సంఘం కార్యదర్శి గపుర్ మియా, చేనేతకార్మికసంఘం, జిల్లా అధ్యక్షులు, లక్ష్మన్న, కార్యదర్శి రాజు, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జె. మోహన్, మండల కార్యదర్శి పెద్ద ఈరన్న, సిపిఎం పట్టణ సభ్యులు టి.వీరన్న, ప్రజానాట్యమండలి కళాకారులూ, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న బి.వెంకట్



అభివాదం చేస్తున్న జాతీయ, రాష్ట్ర నాయకులు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశించారు. శనివారం గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడేళ్లలో కరోనా మహమ్మారి విజృంభించిన తరుణంలో ప్రభుత్వ వేడుకలను చాలా జాగ్రత్తగా నిర్వహించుకున్నామన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ప్రగతి ప్రతిబింబించేలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్ చేయాలన్నారు. అవార్డిల సమాచారాన్ని జిల్లా అధికారుల కార్యాలయాలకు పంపాలని డిఆర్ఒకు సూచించారు. పెరేడ్ గ్రౌండ్లో విఐపి సీటింగ్తో పాటు స్వాతంత్ర సమరయోధులకు కూడా ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ ఏర్పాటు కూడా పద్ధతిగా ఉండాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో సంక్షేమ శాఖ వసతి గృహాల విద్యార్థులతో కూడా ప్రదర్శనలు ఇప్పించాలని సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డిని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఒ నాగేశ్వర రావు, సిపిఒ అప్పలకొండ, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- హాజరు కానున్న 9651 మంది అభ్యర్థులు
- 29 కేంద్రాలు ఏర్పాటు - డిఆర్ఓ నాగేశ్వరరావు



మాట్లాడుతున్న డిఆర్ఒ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 9,651 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు 29 కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపరు-1, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పేపరు-2 ఉంటుందని చెప్పారు. పరీక్షా సమయం పూర్తయ్యే వరకు అభ్యర్థులు బయటికి వెళ్లేందుకు అనుమతించబోమని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, క్యాలిక్లేటర్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని చెప్పారు. పరీక్షలు రాసే గర్భిణులకు, వికలాంగులకు పరీక్ష కేంద్రంలోని భవనం కింద అంతస్తులోనే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రశ్నాపత్రాలు, ఒఎంఆర్ షీట్లు, ఇతర పరీక్షా సామగ్రి పోలీసు బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్ష అనంతరం సంబంధిత సమాధాన పత్రాలను పూర్తి బందోబస్తుతో ట్రెజరీకి తీసుకొస్తారన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి సర్వీస్ కమిషన్ సూచించిన మార్గదర్శకాలను లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు ఒకటికి రెండు సార్లు పూర్తిగా పరిశీలన చేసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రం సమీపంలో జిరాక్స్, ఆన్లైన్ కేంద్రాలను మూసి వేసేలా ఆదేశించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

బహిరంగ సభలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లాలో రహదారుల పై , ఇరుకు సంధుల్లో, అనువుగా లేని ఇరుకైనా ప్రదేశాలలో బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు అనుమతి లేదని జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, మున్సిపల్, పంచాయితీ రోడ్లపై ఇలాంటివి నిర్వహించేందుకు అనుమతించరాదని ప్రభుత్వం జిఒ జారీ చేసిందన్నారు. రహదారులకు దూరంగా ఇండే ప్రభుత్వ మైదానాలు, ప్రవేటు స్థలాల్లో నిర్వహించుకోవాలన్నారు. రోడ్ల పైనే సభలు , సమావేశాలు నిర్వహించాల్సిన కారణాలను లిఖితపూర్వకంగా పేర్కొని అనుమతి కోరితే ఆ దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామన్నారు. సభ నిర్వహణకు అనుమతి కోరితే జరిగే ప్రదేశం, నిష్క్రమణ మార్గాలు, ఎంత జనం హాజరయ్యే అవకాశం ఉంది, రద్దీ నిర్వహణ చర్యల గురించిన అంశాలను పరిశీలిస్తామన్నారు. బహిరంగ సభలు, సమావేశాలు ర్యాలీలను రోడ్లపై కాకుండా (సేఫ్ ప్లేస్) అనువైన ప్రాంతాల్ని గుర్తించి నిర్వహించుకోవాలన్నారు. ట్రాఫిక్ , ప్రజల రాకపోకలు, అత్యవసర సేవలు, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఆటంకం కలగని ప్రాంతాలను సభల నిర్వహణకు గుర్తించి నిర్వహించుకోవాలన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లాలోని కందుకురు, గుంటూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలు లాంటివి పునరావృతమవ్వకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. రహదారుల పై సభలు, సమావేశాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి అనారోగ్యంతో ఉన్న వద్దులు, గర్బిణీలు, ప్రమాదాల్లో గాయపడినవారు సకాలంలో వైద్య సేవలు అందక ప్రజలకు అసౌకర్యం కలుగకూడదన్నారు. 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందన్నారు. ర్యాలీలు, సభలు సమావేశ కార్యక్రమాలు నిర్వహించాలంటే పోలీసు వారి అనుమతి తీసుకోవాలన్నారు. మున్సిపల్, రెవిన్యూ, అగ్నిమాపక సంబంధిత శాఖల అధికారుల అనుమతి మొదటగా తీసుకుని తర్వాతనే పోలీసు వారి అనుమతి తీసుకోవాలన్నారు. పోలీసు వారి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు లేదా ర్యాలీలు నిర్వహిస్తే 30 పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల వారు, ప్రజా సంఘాలు, సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు, ప్రజలు జిల్లా పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పి కోరారు.

శివకుమార్ గౌడ్ దారుణ హత్య

ప్రజాశక్తి - కౌతాళం



కౌతాళం మండలం నదీచాగి గ్రామానికి చెందిన శివకుమార్ గౌడ్ (42) శనివారం దారుణ హత్యకు గురయ్యారు. శివకుమార్ గౌడ్ కుంభలానూరు పాత గ్రామంలో తన కల్లు దుకాణంలో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు కారంపొడి చల్లి, వేట కొడవళ్లతో తలపై అతి దారుణంగా దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న సిఐ ఎరీషా వలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. 108 ద్వారా ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన జరిగిన సమయంలో శివకుమార్ గౌడ్ కుమార్తె పక్కనే ఉన్నట్లు తెలిసింది. నదీచాగి గ్రామానికి చెందిన శివకుమార్ గౌడ్ గతంలో వైసిపిలో కొనసాగారు. గ్రామంలో పార్టీలో భేదాభిప్రాయాలు రావడంతో కొన్ని నెలల క్రితం బిజెపిలో చేరారు. అప్పటి నుంచి బిజెపి కార్యక్రమాల్లో పాల్గొంటూ ముఖ్య నాయకునిగా కొనసాగుతున్నారు. ఈ హత్యలో వైసిపి నాయకులు హస్తం ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తే అసలు విషయాలు బయటకొస్తాయి. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శివకుమార్ గౌడ్పై గతంలో పోలీసు స్టేషన్లో పలు కేసులు ఉన్నాయి. రౌడీషీట్ కూడా ఉంది.

నియంతృత్వం..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకూ నిర్బంధాలు, అణచివేత విధానాలను అవలంభించింది. దాన్ని తాజాగా నియంతృత్వం వైపు అడుగులు వేసింది. జిఒ 1 ద్వారా అధికారపక్షం మినహా అందరి గొంతు నొక్కేందుకు పూనుకుంది. స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచడానికి బ్రిటిష్ పాలకులు 1881లో తీసుకు వచ్చిన భయంకరమైన చట్టాన్ని ఆధారంగా తీసుకుని ఈ జిఒను తీసుకురావడం కంటే నియంతృత్వానికి మరో నిదర్శనం కనిపించదు అనడంలో సందేహం కూడా ఏ మాత్రం అవసరం లేదు. భావప్రకటన స్వేచ్ఛకు, పౌరహక్కులకు ఈ జిఒ విఘాతం కలిగించేలా ఉందని అధికార పార్టీ మినహా అన్ని పార్టీల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. నిరసనలు, ధర్నాలు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే సమావేశాలన్నీ ఎప్పటి నుండో రోడ్డు పైనే నిర్వహించేవారు. నిజానికి వస్తే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రజా సంకల్ప యాత్రే ప్రధాన కారణం. ఆ కార్యక్రమంలో సభలు, సమావేశాలన్నీ రోడ్డు పైనే సాగాయి. ఇప్పుడు మాత్రం తమకు రోడ్లపై సమావేశాలు అవసరం కూడా లేదు అన్నట్లుగా వాటిపై నిషేదాన్ని విధించారు. దాంతో ప్రతిపక్షాలకు, వామపక్షాలకు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ఆస్కారం లేకుండా చేయాలనేదే అధికార వైసిపి నేతల కుట్ర అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ యాత్ర, లోకేష్ యువగళం పాదయాత్రలను దెబ్బతీసేందుకే ఈ జిఒ ఇచ్చినట్లు ఆ పార్టీల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఈ జిఒను వ్యతిరేకిస్తూ ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళనలు మొదలయ్యాయి. వామపక్షాలు, టిడిపి, జనసేన నాయకులు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిఒ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఈ జిఒను రద్దు చేయకపోతే భవిష్యత్తులో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

'నకిలీ'పై పోరు : నకిలీ విత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పోరు మొదలైంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల బాధిత రైతులు, రైతు సంఘాల నాయకులు కర్నూలు ధర్నా చౌక్లో మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సిపిఎం, టిడిపి, జనసేన, బిఎస్పితో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60వేలు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు విక్రయించిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్నా వేదికగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాయలసీమ బంద్ చేపడతామని హెచ్చరించారు.

అవీ..ఇవీ..అన్నీ..

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు బాధితులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు జిజిహెచ్ పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆస్పత్రిలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ప్రజాశక్తి బుక్హౌస్ ఆధ్వర్యంలో కర్నూలులో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. సూర్యనారాయణ 35వ వర్ధంతి సందర్భంగా సూర్యనారాయణ భవన్లో నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అర్ధరాత్రే నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మందుబాబులు తెగ తాగేశారు. రెండు రోజుల్లోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.17కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. పలు ప్రజా సంఘాల డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు.



ఘనంగా వైద్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ :

కర్నూలు వైద్య కళాశాలలో న్యూ ఆడిటోరియంలో అల్యుమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఎపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ బి.సాంబశివ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ 'వైద్యో నారాయణహరి' అని అంటారని, అంటే వైద్యుడు దేవుడుతో సమానమని అన్నారు. పూర్వ వైద్యులు, మేధావులు ఇలా కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో నా గురువులు, పాత మిత్రులు కూడా ఉన్నారన్నారు. కర్నూలు వైద్య కళాశాల చరిత్ర కలిగినదని, తానూ ఇక్కడే ఎంబిబిఎస్ పూర్తి చేశారన్నారు. గతంలో ఇక్కడ పిజి సీట్లు లేవనీ, తానొక ఎంపీగా పూర్వ విద్యార్థిగా సూపర్ స్పెషాలిటీ సీట్లు లాపరోస్కోపీ సర్జన్ సీట్లు కర్నూలుకు మంజూరు చేయించానన్నారు. సిఎంఈ ప్రోగ్రాం ద్వారా మూడు ఉపయోగాలు ఉన్నాయని, టీచింగ్ స్కిల్స్, స్పీకింగ్ స్కిల్స్ మెరుగుపడ తాయన్నారు. ప్రస్తుత విద్యార్థులకు జ్ఞానోదయం, ప్రేరణ కలిగిస్తుందన్నారు. తాను పార్లమెంట్ లో మిక్సోపతి ది నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (సవరణ) చట్టం 2022-3 రాజ్యాంగ సవరణ బిల్లు, ఆర్టికల్ 312 సవరణ,431 శాతం బ్రిటిష్. ముదలియార్ 1959 కర్తార్ సింగ్ 1973, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ నివేదిక (1995) భారతీయ వైద్య ,ఆరోగ్య సేవల గురించి ప్రస్తావించానన్నారు. కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఇ ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుధాకర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.నరేంద్రనాథ్ రెడ్డి, ఆసుపత్రి డిప్యూటీ సూ పరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర రెడ్డి, పూర్వపు విద్యార్థులు డాక్టర్ ఎస్ నరసింహులు, డాక్టర్ జి బాల మద్దయ్య, డాక్టర్ డి.నాగేశ్వర రెడ్డి, డాక్టర్ ఎస్ మునీరు ద్దీన్ అహ్మద్, డాక్టర్ మహేంద్ర కుమార్ వైద్యులు పాల్గొన్నారు.



వైద్య పూర్వ విద్యార్థులతో ఎంపి డాక్టర్ సంజీవ్కుమార్

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులందరూ తప్పనిసరిగా ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ఆంగ్ల భాష అధ్యాపకులు డాక్టర్ పి.షహనాజ్ బేగం అన్నారు. శనివారం సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఆంగ్ల భాష విభాగం ఆధ్వర్యంలో ఫొనేటిక్స్ అంశంపై సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పి. షహనాజ్ బేగం మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లభాషంపై ఉన్న భయాందోళన తొలగించుకోవాలన్నారు. ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ అక్తర్ భాను లైఫ్ స్కిల్ కోర్సు టెక్స్ట్ రూపొందించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష విభాగాధిపతి డాక్టర్ వై.రాజశేఖర్, అధ్యాపకులు ఎజె. రవి ప్రకాష్, డాక్టర్ ఎం నాగన్న, డాక్టర్ ఎఎస్. కన్న పాల్గొన్నారు.

భారీ ఎత్తున మొబైల్ ఫోన్లు రికవరి

3వ విడతలో 1,042 ఫోన్లు రికవరీ
మెగా రికవరీ మేళాలో ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను జిల్లా పోలీస్ శాఖ భారీ ఎత్తున రికవరీచేసింది. ఈ మేరకు రికవరీ అయిన ఫోన్లను బాధితులకు అప్పగించేందుకు శనివారం కర్నూలు జిల్లా పోలీసు పెరేడ్ గ్రౌండ్లో మెగా రికవరీ మేళాలో మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ 3వ విడతలో సుమారు రూ. రెండున్నర కోట్లు విలువచేసే 1,042 ఫోన్లు రికవరీ చేశారు. ఎస్పి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో మూడు దఫాలుగా మొత్తం 2,759 ఫోన్లను రికవరీ చేశామన్నారు. వాటి విలువ రూ.6 కోట్ల 2 లక్షలు ఉంటుందన్నారు. పొగోట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరి చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మాత్రమే కాకుండా రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుండి కూడా బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. బాధితులు మొబైల్ పోగొట్టుకున్న సందర్భంలో మీసేవా కేంద్రాలకు వెళ్ళిగాని, లేదా http:Kurnoolpolice.in/mobiletheft లింకును క్లిక్చేసి మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తారన్నారు. ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. డిజిపి, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొబైల్ రికవరీ మేళా నిర్వహించామన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు సైబర్ టీమ్ , ప్రతి ఒక్క పోలీసు స్టేషన్లో పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. కర్నూలు పోలీసులకు సెల్పోన్లు పొందిన లబ్ధిదారులు, బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ డిఎస్పి కెవి.మహేష్,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి వెంకటాద్రి, కర్నూలు టు టౌన్ సిఐ శ్రీనివాసులు, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం ఎస్ఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ సిబ్బంది ఉన్నారు.



మొబైల్ ఫోన్లు అందజేస్తున్న ఎస్పి సిద్ధార్థకౌశల్



హాఫీజ్ఖాన్కు గజమాలతో స్వాగతం పలికి వైసిపిలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ సమక్షంలో టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేశారు. శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 8వ వవార్డులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయనకు టిడిపి చెందిన ఫిరోజ్, వారి మిత్ర బృందం గజమాలతో ఘనస్వాగతం పలికి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ జగనన్న ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలలో ఎంత ఆదరణ లబ్ది చేకూరతుందో ప్రతేకంగా చెప్పనక్కరలేదన్నారు. ఎక్కడ వెళ్లినా ప్రజలు ఘనస్వాగతం పలుకుతూ కులమత ప్రాంతం, పార్టీ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా చూస్తూ అన్ని రకాలుగా ఆదుకుంటున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం పై నమ్మకం విశ్వాసంతో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి లబ్ది చేకూరుతుందన్నారు. తద్వారా యువతగా అందులో తమ వంతు సహకారం కూడా పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో దండిగేరికి చెందిన ఫిరోజ్ వారి మిత్రబృందం వైసిపిలో చేరారని తెలిపారు. వైసిపి నాయకులు దండిగేరి యువత వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం: ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-తుగ్గలి

వైసిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమేనని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని రాతన గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్లకు, రేషన్ కార్డులను కంపెణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని విధంగా అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ అందించాలన్న లక్ష్యంతో వివిధ సంక్షేమ పథకాలను రూపొందించారన్నారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు , తాగు నీటి సమస్య కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాచప్ప, వక్ఫ్బోర్డు డైరెక్టర్ టిఎండి. హుస్సేని, సాంస్కృతిక డైరెక్టర్, ఎంపిటిసి , వైసిపి నాయకులు రామచంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, వైస్ ఎంపిపి మల్లికార్జున రెడ్డి, ఎర్ర నాగప్ప, ఉమా మహేశ్వరరెడ్డి, కోఆప్షన్స్ చాంద్బాష తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి



ప్రజాశక్తి 2023 క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న కోట్ల జయ సూర్యప్రకాశ్రెడ్డి

ప్రజాశక్తి క్యాలెండర్ను ఆవిష్కరించిన కోట్ల

ప్రజాశక్తి-గూడూరు

ప్రజాశక్తి 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. కోట్ల స్వగ్రామమైన లద్దగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక అంచ అంచలుగా ఎదుగుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ కార్మిక సంఘాలు మనసు గెలుచుకున్న ఏకైక పత్రిక అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి ఎం.చరణ్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు కె.మద్దిలేటి అయ్యావారు అద్దాల నాయుడు, గూడూరు పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు వె.నాగరాజు, వివి కిషోర్ వర్మ, చెట్టుకింద నారాయణ, టి. నాగరాజు , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



సి బెళగల్లో ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎసి. పీరయ్య సమ క్షంలో ఎఎస్ఐ నాగయ్య అండ్ పోలీస్ సిబ్బంది, సిబెళగల్ మండల ప్రజాశక్తి విలేకరి పి.వెంకట్ ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె.మోహన్, సి.బెళగల్ సర్పంచి పాండురంగన్న, ఎంపిటిసి ఈరన్న గౌడ్, ఉప సర్పంచి ఎస్ఎం. ఇబ్రహీం, వైసిపి నాయకులు నాగరత్నం పాల్గొన్నారు. హమాలీ సంఘము నాయకులు ఇబ్రహీం, సుందరరాజు బుజ్జులు, నాగేష్, జైలు, రాముడు ఆటో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యు సూపరింటెండెంట్ ను బర్తరఫ్చేయాలి

ప్రజాశక్తి-సి బెళగల్

రాయలసీమ యూనివర్సిటీ సూపరిండెంట్ ఇస్మాయిల్ను విధుల నుండి బర్తరఫ్ చేయాల్సిందిగా అంబేద్కర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగ రచయిత అంబేద్కర్ పై అసభ్యదూషణ చేసి ఘోరంగా కించపరచిన తీరు దళితులకు తీవ్ర అవమానకరమని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని విధుల నుండి బర్త్ రఫ్ చేయాలనీ ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ది జనరంజక పాలన
- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


ఉప్పరహాల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజారంజక సాగుతోందని ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉపరహాల్ గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో, ప్రజలకు ఇంకా ఎలాంటి సేవలు అందించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పింఛన్ల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంత్రాలయం నియోజకవర్గంలోని ఉప్పరహాల్ గ్రామం ఆదర్శమని తెలిపారు. ప్రజలకు ఇంటింటికీ కుళాయి ఇవ్వడమే కాకుండా అవసరమున్న చోట సిసి రోడ్లు, రహదారులు, విద్యాభివృద్ధి కోసం నాడు-నేడు కింద ఉన్నత పాఠశాల నిర్మాణ పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. 20 ఏళ్లకు సరిపడే తాగు నీటి వసతిని కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఉప్పరహాల్, కుంటనహాల్ గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వైసిపి మండల నాయకులు అత్రి గౌడ్, దాట్ల కృష్ణంరాజు, వీర సేనా రెడ్డి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాగరాజు గౌడ్, దేశాయ్ ప్రహ్లాద చారి, ఏకం రెడ్డి, రామన్న గౌడ్, సుధాకర్ రెడ్డి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

'హాస్టల్'ను సద్వినియోగం చేసుకోండి
- ఎస్ఎస్ఎ ఎపిసి వేణుగోపాల్


సీజనల్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్న వేణుగోపాల్

ప్రజాశక్తి- దేవనకొండ

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సీజనల్ హాస్టళ్లను సద్వినియోగం సర్వశిక్ష అభియాన్ ఎపిసి డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. శనివారం మండలంలోని పి.కోటకొండ గ్రామంలో గ్రామైక్య పొదుపు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కోసం తల్లిదండ్రుల వెంట విద్యార్థులు వలసలు వెళ్లకుండా గ్రామంలోనే ఉండి చదువుకునేందుకు సీజనల్ హాస్టల్‌లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మరికొన్ని గ్రామాల్లో సీజనల్ హాస్టళ్లను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీనివాసులు, ఎంఇఒ రంగస్వామి, వైసిపి నాయకులు పెద్ద లింగన్న, కృష్ణ, రామచంద్ర పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చడం జగన్‌తోనే సాధ్యం
- గుమ్మనూరు సోదరులు


కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న గుమ్మనూరు సోదరులు

ప్రజాశక్తి- దేవనకొండ

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడం ఒక్క జగన్‌తోనే సాధ్యమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, శ్రీనివాసులు తెలిపారు. శనివారం దేవనకొండ క్రాస్ రోడ్డు వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక డంపును వారు ప్రారంభించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో కొత్త పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని తెలిపారు. పింఛన్ల పెంపుతో వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు చూశామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలన ప్రజల ముంగిటికే తెచ్చినట్లు తెలిపారు. ఎంపిడిఒ గౌరీ దేవి, ఎంపిపి లక్ష్మీదేవి, జడ్‌పిటిసి కిట్టు, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి భర్త లుమాంబ, వైసిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, దివాకర్ నాయుడు, నారాయణరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, రాజన్న, చిట్టెం చిన్నయ్య శెట్టి, యూసుఫ్ బాష, ఎల్‌కె.శ్రీను, చంద్రన్న, వీరేష్ పాల్గొన్నారు.

శ్రీమఠానికి రూ.3.13 లక్షల విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాలకు భక్తుల నుంచి రూ.3.13 లక్షలు విరాళంగా వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన వెంకటేష్ ప్రభు రూ.లక్ష, అన్నదానానికి, గో సంరక్షణకు రూ.50 వేలు, రూ.38 వేలు అందజేసినట్లు తెలిపారు. బెంగళూరుకు చెందిన భక్తుడు శంకరానంద నూతనంగా తయారు చేయించే వెండి రథోత్సవానికి విరాళం అందజేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ప్రభ, అరవింద్ దంపతులు వెండి రథోత్సవ తయారీకి విరాళం అందజేసినట్లు పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్


మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శనివారం మండలంలోని ములుగుందం గ్రామంలో వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, హనుమంతు, చిన్నయప్ప, భీమన్న, కరుణాకర్, ఎల్లప్ప ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. మంత్రి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందించామన్నారు. సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. సచివాలయ-1, సచివాలయ-2కు మంజూరైన రూ.40 లక్షలను గ్రామంలోని బస్టాండు మరమ్మతులకు, సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, పాలకూర బండ గ్రామానికి వెళ్లే రహదారి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. వైసిపి ఆలూరు తాలూకా ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, ఎంపిడిఒ రాధ, హౌసింగ్ డిఇ ఆదినారాయణ, పిఆర్ ఎఇ యమునప్ప, హౌసింగ్ ఎఇ సత్యభాస్కర్, వైసిపి నాయకులు రామాంజనేయులు, కో కన్వీనర్ పురుషోత్తమ రెడ్డి, సిఇఒ అశోక్, నరసింహులు, తిక్కయ్య, పీరా, కౌలుట్ల, రాజన్న గౌడ్, ప్రకాష్ పాల్గొన్నారు.


ఎర్ర జెండా కప్పి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రహ్లాద మృతి పార్టీకి తీరని లోటు
- సిపిఎం నాయకుల నివాళి

ప్రజాశక్తి - ఆదోని

ప్రహ్లాద మృతి సిపిఎంకు తీరని లోటని ఆ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. శనివారం ఆదోని పట్టణం కల్లుబావి ప్రాంతంలో ప్రహ్లాద స్వగృహంలో మృతదేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు మాట్లాడారు. ప్రహ్లాద కొటారి మిల్లు కార్మికునిగా పనిచేస్తూ సిపిఎం సభ్యులుగా చేరారని తెలిపారు. కల్లుబావిలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై జరిగిన ప్రజా పోరాటాల్లో ప్రజలకు అండగా నిలిచారన్నారు. 1981 నుంచి 2014 వరకు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపులో భాగస్వామిగా నిలిచారని తెలిపారు. తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండాతో ఉంటూ ప్రహ్లాద మరణించారని చెప్పారు. సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, ఈరన్న, తిమ్మప్ప, తెలుగు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, ముక్కన్న, తిప్పన్న, నాయకులు కృష్ణమూర్తి, నాగరాజు, మనోహర్, మల్లయ్య, రాముడు, తిక్కప్ప నివాళులర్పించారు.

వాల్మీకులకు అండగా ఉంటాం
- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

వాల్మీకుల ఆర్థిక అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ముందుంటామని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ, ఫుడ్ కమిషన్ మాజీ సభ్యులు గుడిసె కృష్ణమ్మ తెలిపారు. శనివారం దొడ్డనకేరిలో వాల్మీకి విగ్రహం కోసం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోని నియోజకవర్గంలో ఉన్న వాల్మీకుల అభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. ఎవరికీ ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా తనను సంప్రదించవచ్చన్నారు. మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కోసం తనవంతు సహాయం రూ.10 వేలు అందించామని తెలిపారు. పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలని సూచించామన్నారు. గతం విడిచి భవిష్యత్తు కోసం ఆలోచించినప్పుడే మానసికంగా అభివృద్ధి చెందుతామని వివరించారు. దొడ్డనకేరి వాల్మీకి నాయకులు బోయ ఈరన్న, ఉరుకుందు, రామాంజి, అంజి పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న గుడిసె కృష్ణమ్మ

నాణ్యమైన భోజనమందించాలి
- మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, మాచాపురం కాశీం వలీ తెలిపారు. శనివారం మండలంలోని ముగతి బీసీ కాలనీలో ఉన్న ఎంపియుపి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిల్లలకు నాణ్యమైన విద్య, నాణ్యత గల భోజనం అందించాలని ఉపాధ్యాయులను కోరారు. పౌష్టికాహారం అందిస్తేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టగలరని తెలిపారు. అందుకు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ముగతి మాజీ సర్పంచి బాలరాజు, నది కైరవాడి ఐ టిడిపి వీరేష్, తులసీరామ్, సురేంద్ర రెడ్డి, మాచాపురం వలీ పాల్గొన్నారు.


తనిఖీ చేస్తున్న టిడిపి నాయకులు ఈరన్న గౌడ్, ఖాసీం వలీ

కెజిబివి విద్యార్థినుల కళానైపుణ్యం

ప్రజాశక్తి - నందవరం

పనికి రాని వస్తువులతో అద్భుతమైన కళాకృతులు విద్యార్థి దశలోనే తయారు చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు నందవరం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు. పాఠశాలలో విద్యతో పాటు ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా కుట్లు, అల్లికలు, కుట్టు మిషన్ల శిక్షణపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు.

నందవరం కెజిబివి పాఠశాలలో ప్రస్తుతం 272 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరికి విద్యతో పాటు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇస్తూ భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. విద్యార్థినులు నీటి ట్యాంకు మూతలు, ఐస్ క్రీమ్ పుల్లలు, ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు, పాత సీడీలు, పాత బట్టలతో అందమైన బొమ్మలను తయారు చేసి, వాటికి అందమైన రంగులు వేసి అందరి చూపులను ఆకర్షిస్తున్నారు. అలాగే దుస్తులపై ప్రత్యేక కళాకృతులను వేయిస్తూ వారి జీవితాలకు భరోసా ఇస్తున్నారు. విద్యార్థులకు కళాకృతులపై శిక్షణ ఇచ్చేందుకు రమాదేవి అనే ఉపాధ్యాయురాలిని నియమించడంతో విద్యార్థులు రోజువారీగా శిక్షణలో పాల్గొంటూ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. 9వ తరగతి చదువుతున్న మేఘన, ముంతాజ్‌లు చూపరులను ఆకర్షించే విధంగా ప్రత్యేకత కళాకృతులను తయారు చేస్తున్నారు.


తయారు చేసిన వస్తువులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యతో పాటు వృత్తి నైపుణ్యంలోనూ శిక్షణ
- కెజిబివి ప్రిన్సిపల్ శైలజ



విద్యార్థినులు ఎప్పటికైనా వారి కాళ్లపై నిలబడేలా కృషి చేస్తున్నాం. పదో తరగతి తర్వాత చదువుకోలేమని భావించే విద్యార్థినులకు ఈ వృత్తి నైపుణ్య శిక్షణ ఎంతగానో ఉయోగపడుతుంది. పనికిరాని వస్తువులతో అందరూ మెచ్చుకునేలా కళాకృతులు, బొమ్మలు తయారు చేస్తూ విద్యార్థినులు తమలోని సృజనాత్మకతను పెంచుకోవడంతో పాటు ఆర్థికంగానూ నిలదొక్కుకోవచ్చు.


ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఎపిపిటిడిలో సమస్యలు పరిష్కరించాలి
- ఎమ్‌డికి పిటిడి వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌టిసి)లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావును కోరారు. శనివారం విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ఎమ్‌డిని శాలువా, పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంఆ ది పిటిడి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి, బివిఎస్ఎస్.నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.నాగన్న మాట్లాడారు. ఓటీలు, నైటౌట్ అలవెన్స్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర సమస్యలకు త్వరలో పరిష్కారం చూపిస్తామని, సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. సంస్థలో ఎప్పటి నుంచో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. నాయకులు సక్రప్ప, జయరాజు, పిఎల్.రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి
- అంబేద్కర్, జగ్జీవన్ రామ్ అసోసియేషన్ మండల ప్రెసిడెంట్ హుస్సేని

ప్రజాశక్తి - హాలహర్వి


హాలహర్విలో ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను కులం పేరుతో దూషించిన కర్నూలు యూనివర్సిటీ ఎమ్‌డి ఇస్మాయిల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ అసోసియేషన్ మండల ప్రెసిడెంట్ హుస్సేని కోరారు. శనివారం ఎస్ఐ విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బి.వీరేష్, చౌడప్ప, జె.నాగరాజు, సురేష్, బి.హుస్సేని పాల్గొన్నారు.

మంత్రాలయం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అనుచిత వ్యాఖ్యలు చేసి దూషించిన రాయలసీమ యూనివర్సిటీ ఎమ్‌డి ఇస్మాయిల్‌ను దేశ బహిష్కరణ చేయాలని నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఆయన తన స్వగృహమైన బూదురులో మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా ఉద్యోగం పొంది రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మాదిగ కులస్తులను, కాంగ్రెస్ పార్టీని తన ఫోన్ ద్వారా దూషణలు చేసిన ఇస్మాయిల్‌ను దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.



ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ
- 14 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని హాల్వి గ్రామంలో శుక్రవారం రాత్రి ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. 14 మందిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి వివరాల మేరకు... గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సుండి సురేష్, బిజెపి నాయకులు దేవ్ రెడ్డి గ్రూపుల మధ్య పాత కక్షలతో మాటా మాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఘర్షణలో బిజెపి నాయకులు దేవ్ రెడ్డి, ఆంజనేయులు, హుస్సేనికి గాయాలయ్యాయి. వైసిపి నాయకులు సురేష్, చంద్ర, దేవరాజ్, నాగరాజు గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. సుండి సురేష్‌తో పాటు మరో ఏడుగురిపైనా, దేవ రెడ్డితో పాటు మరో ఐదుగురిపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శనివారం తెలిపారు. ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎలాంటి సంఘటన జరగకుండా గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆదోనిలో చికిత్స పొందుతున్న నాయకులను హైకోర్టు సీనియర్ న్యాయవాది, బిజెపి డివిజన్ ఇన్‌ఛార్జీ పురుషోత్తం రెడ్డి పరామర్శించారు.

'హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి - ఆదోని

ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ఒ జిల్లా కన్వీనర్ తిరుమలేష్, కోకన్వీనర్ తేజ, డివిజన్ కార్యదర్శి సురేష్, నాయకులు మేఘన, అర్చన డిమాండ్ చేశారు. శనివారం డివిజన్ అధ్యక్షులు ఖాదర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్ నుంచి ర్యాలీగా వెళ్లి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చలికాలంలో దుప్పట్లు లేక, శిథిలావస్థకు చేరుకున్న భవనాలు, నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఆదోనిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో నెలకొన్న విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు జాను, రాజు, రంగా, నిఖిత, కృష్ణవేణి, గౌసు, వంశీ, సాధిక్, సాయి కిరణ్ పాల్గొన్నారు

ఉద్యోగులకు జీతాలివ్వలేని స్థితిలో ప్రభుత్వం
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో ఉద్యోగులకు, పింఛనర్లకు ఇంతవరకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో పరిపాలన సాగడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఎద్దేవా చేశారు. శనివారం ఆదోని నియోజకవర్గం పెద్ద తుంబలంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపేందుకు చివరి బటన్ నొక్కడానికి 5 కోట్ల ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గంలో పర్యటిస్తుంటే చీకటి జిఒలు తెచ్చి అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని దుయ్యబట్టారు. నారా లోకేష్ యువగళం పేరిట చేపట్టనున్న పాదయాత్రను అడ్డుకునేందుకు, చంద్రబాబు సభలనకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే చీకటి జిఒలు తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తోందని తెలిపారు. 'ఇదేం ఖర్మ' అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వాపోతున్నారన్నారు. ఇప్పటికీ జీతాలు, పెన్షన్లు ఇవ్వలేదని, వారు ఎలా బతకాలని ప్రశ్నించారు. టిడిపి కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, నాయకులు రంగస్వామి నాయుడు, రంగన్న, సత్తన్న, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్, సుబ్బు, సదాపూర్ రాజశేఖర్, ప్రహ్లాద రెడ్డి, అయ్యన్న, అరెకల్ రామకృష్ణ, బాలాజీ, సాదుల్లా, వెంకన్న, టిడిపి పెద్ద తుంబలం గ్రామ నాయకులు అన్వర్ బాష, దాసప్ప, ఉరప్ప, ఎమ్ఎమ్‌డి.షరీఫ్, కాశీమయ్య, నరసయ్య, నాగరాజు, అజీజ్ బాష, రామ్ రెడ్డి, శ్రీదేవి, సాధక బేగం, డీలర్ బసవరాజు ఉన్నారు.


ఆదోనిలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న మీనాక్షి నాయుడు

కౌతాళం : రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతోందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ విమర్శించారు. మండలంలోని నదీచాగి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా రాత్రికి రాత్రి జిఒలు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పర్యటనకు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి చీకటి జిఒలు తీసుకొస్తే ఎవరూ భయపడరని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. చంద్రబాబు నాయుడు పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో టిడిపిదే అధికారం అన్నారు. చంద్రశేఖర్, భీమయ్య పాల్గొన్నారు.


కౌతాళం : నదీచాగిలో మాట్లాడుతున్న అడివప్ప గౌడ్

'గడపగడపకు' సమస్యలు పట్టవా..?
- జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకప్ప

ప్రజాశక్తి-ఆలూరు

మంత్రి గుమ్మనూరు జయరామ్ పాతినిధ్యం వహిస్తున్న నియోజకకర్గంలో 'గడపగడపకు'లో వస్తున్న సమస్యలు పట్టవా అని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప ప్రశ్నించారు. శనివారం మండలంలోని తుంబలాబీడు, మొలగవల్లి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. గ్రామంలో నీరు, డ్రెయినేజీ సమస్యలు ఉన్నాయని ప్రజలు విన్నవించారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' అంటూ మంత్రి జయరామ్, అధికారులు ఫొటోలకు ఫోజులు ఇస్తున్నారే తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామాలు బాగుపడాలంటే జనసేనకు అండగా నిలవాలన్నారు.


ఆలూరులో సమస్యలు తెలుసుకుంటున్న వెంకప్ప

దేవనకొండ : రాష్ట్రంలో గత మూడున్నర ఏళ్లుగా పాలిస్తున్న వైసిపి ప్రభుత్వంలో పేదలు అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొంటున్నారని జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. దేవనకొండలోని బీసీ కాలనీలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడారు. నవరత్నాలతో గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం అర్హత ఉన్నా ఇంటి స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. పింఛన్లను తొలగిస్తున్నారని వాపోయారు. ఒక గుడిసెకు విద్యుత్ బిల్లు రూ.33,676 వచ్చిందని మరో వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వెంకప్ప మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని, విద్యుత్ బిల్లుల పెంపు పేదలపై పెనుభారం మోపిందని తెలిపారు. రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం 'గడపగడపకు'లో సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. జనసేన నాయకులు మక్బుల్, సరోజ, ఆంథోని, నందు, వీరేష్, బడేసాబ్, కృపాకర్ పాల్గొన్నారు.

'కన్న తల్లి-కల్పవల్లి' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

గణితోపాధ్యాయులు, ప్రముఖ బాలసాహిత్యవేత్త గద్వాల సోమన్న రచించిన 'కన్న తల్లి-కల్పవల్లి' బాలగేయాల సంపుటిని ఆవిష్కరించారు. శనివారం కర్నూలు నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, కర్నూలు గ్రంథాలయ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన 'మనం-మన గ్రంథాలయం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యఅతిథులు మాట్లాడారు. అనతి కాలంలోనే 29 పుస్తకాలు ప్రచురించడమే కాకుండా బాల సాహిత్యంలో విశిష్ట సేవలకు గద్వాల సోమన్నను కొనియాడారు. నిఖిలేష్ ఎడ్యుకేషనల్ అకాడమీ అధ్యక్షులు మద్దులేటి, కర్నూలు గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్, లైబ్రేరియన్లు పెద్దక్క, గోవిందు రెడ్డి, కవి స్వరూప సిన్హా పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు


డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజల్లో సైన్స్ భావాజాలం పెంపొందించాలి
- డాక్టర్ మాలకొండయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజల్లో సైన్స్ భావజాలాన్ని పెంపొందించాలని ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య కోరారు. శనివారం పట్టణంలోనియుటిఎఫ్ కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానవ అభివృద్ధి చెందాలంటే సైన్సు వినియోగం తప్పనిసరి అని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక యుగంలో నివసిస్తున్నా ఇంకా సమాజంలో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు రాజ్య మేలుతున్నాయని చెప్పారు. ఈ మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలను రూపుమాపాలంటే శాస్త్ర, విజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.శంకరయ్య మాట్లాడుతూ... మార్స్‌పైకి అడుగుపెడదామని కలలుగంటున్న నేపథ్యంలో ఇంకా సమాజంలో మూఢనమ్మకాలు వేళ్లానుకోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రజా చైతన్యం కోసం పనిచేసే జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. జన విజ్ఞాన వేదిక నాయకులు నారాయణ, తిమ్మప్ప, చాంద్ బాష, తాయప్ప, ఆంజనేయులు, ప్రకాష్, మాదన్న, బసప్ప, నరసయ్య గౌడ్, యుటిఎఫ్ నాయకులు నాగమణి, జీవిత, సుమలత, పద్మ, కృష్ణమూర్తి, దావీదు, కౌలన్న పాల్గొన్నారు.

ఇంటి స్థలాల మంజూరుకు ప్రత్యేక కృషి
- వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో ఇంటి స్థలాల్లేని ప్రతి నిరుపేదకూ ఇంటి స్థలాలు మంజూరయ్యేలా కృషి చేస్తానని వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. శనివారం మండలంలోని గుమ్మనూరు గ్రామంలో సర్పంచి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని 20 కుటుంబాల నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం దగ్గరుండి దరఖాస్తు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీల పేరుతో ప్రతి నిరుపేదకూ ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో మండలంలో ఇంటి స్థలాలు లేని వారందరికీ స్థలాలు మంజూరు చేయించి ఇల్లు నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తామని చెప్పారు. గ్రామ వాలంటీర్లంతా ఇంటి స్థలాలు లేని వారిని గుర్తించి సచివాలయాల్లో దరఖాస్తు చేయించాలని సూచించారు. అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న పాల్గొన్నారు.


గుమ్మనూరులో ఇంటి స్థలాలు లేని వారితో దరఖాస్తు చేయిస్తున్న నారాయణ



ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న టిజి.భరత్

టిజివి సంస్థల సహకారంతో ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేసిన టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలులో టిజివి సంస్థల సహకారంతో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. నగరంలోని మాంటిస్సోరి పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు టిజివి సంస్థల ఛైర్మన్, కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో సాంప్రదాయాలను నేటి తరం యువతకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంట్లో పిల్లలకు పెద్దలు ముగ్గులు నేర్పించాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో సాంప్రదాయాలు కనుమరుగవుతాయన్నారు. ఇక ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరూ జడ్జిమెంట్‌ను గౌరవించాలన్నారు. పోటీల్లో మొత్తం 120 మంది పాల్గొన్నారు. మొదటి విజేతకు రూ.ఆరువేలు, రెండవ విజేతకు రూ. నాలుగు వేలు, మూడవ విజేతకు మూడు వేలు అందించారు. వారికి నగదుతో పాటు ఇతర బహుమతులు అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



డిఇఒ వెంకటరంగారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి: ఫ్యాప్టో

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారితో ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు కలిశారు. జిల్లా ఛైర్మన్ ఎస్. గోకారి, సెక్రటరీ జనరల్ జి. తిమ్మప్ప ఆర్థిక కార్యదర్శి ఆర్. సేవా లాల్ నాయక్ సభ్యులు జయరాజు, మరియనందం, మోయిన్‌బాష, జి.భాస్కర్, రంగన్న, టికె. జనార్ధన్ ,కార్యవర్గ సభ్యులు నాగరాజు, గోవింద్, ముదశిర్, శ్రీధర్ ఉన్నారు. బదిలీలలో అన్ని ఖాళీలను చూపించాలన్నారు. సిఫారసు బదిలీలు ఆపి, బదిలీలను పారదర్శకంగా చేపట్టాలన్నారు. మెడికల్ బిల్లులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఎన్‌ఒసిలను త్వరితగతంగా మంజూరు చేయాలన్నారు. 2022 పదోన్నతుల వారికి వేరుగా మాన్యువల్ లేదా ఆన్‌లైన కౌన్సిలింగ్ జరపాలన్నారు. పదోన్నతులకు సంబంధించిన రిజిస్టర్లను పారదర్శకంగా మేంటైన్ చేయాలన్నారు. అక్రమ సర్దుబాట్లను రద్దు చేయాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలు నేతలు డిమాండ్ చేశారు.

దళిత నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : ప్రజాసంఘాలు

ప్రజాశక్తి-పత్తికొండ



దళిత నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తరి రమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దస్తగిరి ,సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఈశ్వర్ రెడ్డి భవనం నుంచి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరికి ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం సురేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వి రంగారెడ్డి, గిత్తరి రమేష్ మాట్లాడారు. పత్తికొండ మండలం హోసూర్ గ్రామానికి చెందిన మాల నారాయణ చిన్నహుల్తి గ్రామంలో సర్వే నెంబరు 150/3 లో గల 5.05 వ్యవసాయ భూమి గత 60 సంవత్సరాలుగా పూర్వికుల నుండి సాగు చేస్తున్నారన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అనుచరుడు బాబుల్ రెడ్డి వైస్ ఎంపిపి బలరాముడు అనుచరులు శుక్రవారం మాల నారాయణ కుటుంబం పై దాడి చేసి గాయాలు పరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్గ్రేషన్ ప్రకటించాలని , రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కర్నూలు కలెక్టరేట్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నారాయణ కుటుంబానికి న్యాయం చేయాలని పత్తికొండ తహశీల్దార్ విష్ణు ప్రసాద్, ఆర్డిఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారికి సతీష్ కుమార్‌కు ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపాల్, సిఐటియు నాయకులు కాశీ విశ్వనాథ్, రైతు సంఘం నాయకులు సిద్దయ్య గౌడ్, గంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, బుజులు, ప్రజా నాట్యమండలి నాయకులు కాశి, రమేషు, రాముడు, విద్యార్థి సంఘం నాయకులు వినోదు, ఈరన్న, నరసింహ, ఆదర్శ్ , డప్పు కళాకారులు సంఘం నాయకులు రంగనాథ్, తిమ్మయ్య, చర్మకారులు సంఘం నాయకులు మిద్దె పోగు సుంకన్న కాటికి కాపరి గుంతలుతీసే బేగరుల సంఘం రామాంజినేయులు, కృష్ణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు చిన్నహుల్తి రవి మాదిగ, తుగ్గలి చిన్న మాదిగ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను దుర్భాషలాడిన వారిని కఠినంగా శిక్షించాలి: ఆవాజ్

పజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాయలసీమ యూనివర్సిటీలో కాలేజ్ డెవలప్మెంట్ కమిటీ బాధ్యునిగా పనిచేస్తున్న ఇస్మాయిల్ అనే వ్యక్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడడాన్ని అవాజ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి ఎస్ఎ. సుభాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ని కించపరుస్తూ తాగిన మైకంలో వాగడం క్షమించడానికి వీలు లేదన్నారు. ఆయన వ్యాఖ్యలపై ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల భారతదేశ పౌరులైన ముస్లింలకు ఎనలేని గౌరవం ఉందని అన్నారు. ఒక ముస్లిం అధికారి తాగి అంబేద్కర్‌ను కించపరచడం ఆయన వ్యక్తిగతమే తప్ప ముస్లింల అభిప్రాయం కాదని అన్నారు. ఈ వ్యాఖ్యలను అవకాశం చేసుకుని మతోన్మాద శక్తులు మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నాయని దీనిని ముస్లిం ప్రజల వాఖ్యలుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని అది సరైన పద్ధతి కాదన్నారు. మతోన్మాదుల వలలో పడకుండా దళితులు, ముస్లింలు మైనార్టీలు, బిసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంబేద్కర్ పై అసభ్యంగా మాట్లాడుతూ అనుచితంగా వ్యాఖ్యానించిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటే తక్షణమే డిస్మిస్ చేయాలని ఇలాంటి సంఘటనలు ప్రోత్సహించే వాళ్ళపై నిఘాపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ ఒక మతానికో, కులానికో సంబంధించిన వ్యక్తి కాదని భారత దేశ ప్రజల ప్రతినిధి అని ఆయన అన్నారు. జాతీయ నాయకులను తిట్టడం కించపరుస్తూ మాట్లాడడం సమాజంలో అంబేద్కర్‌కు ఉన్న గౌరవాన్ని తగ్గించడమేనని చెప్పారు. ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యల్ని ఆసరాగా చేసుకుని ప్రజల మధ్య వైశమ్యాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కోరారు.

జిజిహెచ్ లో పర్యటించిన ఎపిఎంస్ ఐడిసి ఎండి డి.మురళీధర్ రెడ్డి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సరోజన వైద్యశాలలో ఎపిఎంఎస్‌ఐడిసి ఎండి, కర్నూలు నోడల్ అధికారి డి.మురళీధర్ రెడ్డి (ఐఎఎస్) శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ను తనిఖీ చేశారు. ఎపి స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎపిఎంఎస్‌ఐడిసి ఇంజనీర్లను ఆదేశించారు. ఎఎంసి బ్యాక్ సైడ్ లో ఉన్న పాత భవనాల (డీమాలిష్) కూల్చివేత పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోపు పాత భవనాల డిమాలిష్ , ఇతర పనులను యుద్ధప్రాతిపదికనపూర్తిగా చేయాలని ఇంజనీర్లను ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడిషనల్ డి డిఎంఇ సూపరింటెండెంట్ జి నరేంద్రనాథ్ రెడ్డి, ఎపిఎంఎస్‌ఐడిసి ఎస్‌ఇ రమేష్ రెడ్డి, ఇఇరాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిజిహెచ్‌లో పనులను పరిశీలిస్తున్న అధికారులు , వైద్యులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పింఛన్ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కాటసాని

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం ఈ సంవత్సరం జనవరి నుంచి రూ .2750 లు ఫించన్ అందిస్తున్నారని, ఆ పింఛన్ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. రాష్ట్రంలో ఫించన్ వారోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగానే శనివారం కల్లూరు ఎంపిడిఒ కార్యాలయంలో ఫించన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై, అవ్వా-తాతలకు, అక్కా-చెల్లెమ్మలకు ఫించన్ అందించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కల్లూరు మండల జడ్‌టిపి ఆల ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి శారద, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్‌రెడ్డి, కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకటరమణారెడ్డి, కార్పొరేటర్ దండులక్ష్మీకాంత్‌రెడ్డి, ఉలిందకొండ కెవి.రమణారెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మహబూబ్ బాష, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, సంభందిత అధికారులు పాల్గొన్నారు.



పెన్షన్ల వారోత్సవ సభలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మేయర్ బివై.రామయ్య , బుట్టారేనుక

అర్హులందరికీ పింఛన్లు ఇస్తున్నాం: హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అర్హులైన వారందరికీ వైఎస్ఆర్ పెన్షన్లను అందజేస్తున్నామని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, మేయర్ బి వై రామయ్య, మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని 17వ వార్డు పరిధిలోని కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) కార్యాలయ ప్రాంగణంలో వైఎస్ఆర్ పెన్షన్ పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ 14, 15, 16, 17, 22, 23, 24, 25 వార్డ లో కొత్త గా 1260 పెన్షన్ లను ఈ నెలలో విడుదల చేశారని తెలిపారు. కర్నూలు జిల్లాలో 2,43,354 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని, వీరి కోసం ప్రతి నెలా రూ.67.61 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం ఆర్థిక భారాన్ని భరిస్తోందన్నారు. నగర మేయర్ బివై. రామయ్య మాట్లాడుతూ చంద్రబాబును ప్రజలు తరిమి తరిమి కొడతారని అన్నారు. పింఛన్ మొత్తాన్ని పెంచుతూ పోతున్నా కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అర్హుల పింఛన్లు తొలగించడం లేదన్నారు. జనవరి నెలలో కొత్తగా 8,860 పిం ఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పింఛన్ రూ.2.500 నుంచి రూ.2,750కి పెంచడంపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు బుట్టా రేణుక మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 175 175 స్థానాలను వైసిపి కైవసం చేసుకుంటుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి కులం చూడడం మాత్రం చూడమంటూ ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, 17 వ వార్డ్ కార్పొరేటర్లు పద్మలత రెడ్డి, 14 వ వార్డ్ ఇంచార్జి మంజులత, 15 వ వార్డ్ ఇంచార్జి వెంకటేశ్వరమ్మ, 16వ వార్డ్ పప్పి, 18వ వార్డ్ అక్బర్, చందు, సూర్య మోహన్, వైసిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పర్ల సూర్యుడు, నాయకులు కేదార్ నాథ్, సుహాసిని, జశ్వంత్, వసంత్, మున్సిపల్ టిపిఆర్‌ఓ వెంకట లక్ష్మి, సూపరిండెంట్ మంజూరుబాష, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీకటి జిఒలతో ప్రతిపక్షాలను అణచలేరు : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జిఒ ఒకటిని రద్దు చేయాలని ఇలాంటి చీకటి జిఒలతో ప్రతిపక్ష పార్టీలను అణిచి వేయలేరని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. కల్లూరు అర్బన్ 34వ వార్డు గురుబ్రహ్మనగర్ లో తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం నిర్వహించారు. కాలనీలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు నిత్యవసర వస్తువులు ఇసుక ,సిమెంటు ,మద్యం , యువతకు జాబ్ క్యాలెండర్ లేక, సంక్షేమం లేకపోవడం తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో వార్డ్ ముఖ్య నాయకులు జిల్లా కోశాధికారి మాదన్న, వార్డ్ ఇంచార్జి డివి చంద్ర, వై జగన్, పెద్దపాడు తిరుమలేశ్ రెడ్డి, భాస్కర్‌గౌడ్, సులేమాన్, సురేష్, నారాయణ శెట్టి, మహేష్ ఆచారి, ఎన్వీ రామకష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్,జిల్లా కార్యదర్శి కేతురు మదు, యస్ కే శ్రీనివాసరావు, రవిప్రకాష్ రెడ్డి, బొల్లవరం పివి రమణారెడ్డి, టైలర్ నాగరాజు, బీచుపల్లి,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యం దోపిడీదారులను కఠినంగా శిక్షించాలి : టిడిపి

ప్రజాశక్తి- మద్దికెర

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేదలకు గత కొన్ని సంవత్సరాల నుండి ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తుందని, ఆ బియ్యాన్ని కాస్త అధికార పార్టీ నాయకులు, వ్యాపారస్తులు పక్క దారి పట్టిస్తున్నారని తెలుగుదేశం జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు యాదవ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ చీకటి దందాకు తెరలేపిన వారు ఎవరికి తెలియకుండా బియ్యాన్ని హంద్రీనీవా కాలువ సమీపంలో ఉన్న పొలాలలో దాచి ఉంచారన్నారు. సమాచారం మేరకు గురువారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తే 200 క్వింటాల్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ బియ్యం ఎక్కడినుంచి వచ్చాయి ఎవరు ఉంచారు దీనిపై వైసిపి నాయకులు సమగ్ర విచారణ జరిపి ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తామనడం విడ్డూరంగా ఉందని యద్దేవ చేశారు. సమగ్ర విచారణకు తెలుగుదేశం పార్టీ తరపున స్వాగతిస్తున్నామని, గతంలో రేషన్ బియ్యం విషయంలో అధికార పార్టీ నాయకులు ప్రమేయం ఉందని ఇద్దరు కానిస్టేబుళ్ల ను సస్పెండ్ చేశారన్నారు. కనీసం ఇప్పటికైనా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి మండల కన్వీనర్ శివప్రసాద్ యాదవ్, ఆవుల పెద్దన్న పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థలో శనివారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పరిపాలన అధికారి వై.శౌరీల్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే శాంత, ఐశ్వర్యలు పాల్గొని పలు రకాల పోటీల్లో ప్రతిభగనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన గాలిపటాల పోటీలు ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల కల్చరల్ లిటరరీ కార్యక్రమాల ఛైర్మన్ ఆశా ఫర్విన్, విద్యుల్లత, వాసవి, సరళ, శివప్రసాద్ పాల్గొన్నారు

12 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్ : పాఠశాల విద్యార్థులకు ఈనెల 12 నుండి 18 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటిస్తూ విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు. వాస్తవానికి సంక్రాంతి సెలవులు ఈనెల 11 నుండి 16 వరకు అకాడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించారు. మళ్లీ ఉత్తర్వులను సవరించి 12 నుండి 18 వరకు ప్రకటించారు.

నగర సుస్థిరాభివృద్ధే లక్ష్యం : మేయర్

వివిధ అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు, అధికారులు శంకుస్థాపన

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగర సుస్థిరాభివృద్ధే తమ లక్ష్యమని నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు కలెక్టర్ పి.కోటేశ్వరావు, నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కమిషనర్ ఎ.భార్గవ్ తేజ శంకుస్థాపనలు చేశారు. ముందుగా 26వ వార్డు దేవనగర్‌లో గ్రీన్ కో ఎనర్జీ , యార్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో హంద్రీ నది తీరాన ఉన్న ముళ్ళ చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని పూజ చేసి ప్రారంభించారు. అనంతరం అదే వార్డు దేవనగర్‌లో రూ.54 లక్షలతో, 34వ వార్డు మురహరి నగర్‌లో రూ.99.5 లక్షలతో, 35వ వార్డు తిరుమల తిరుపతి నగర్ లో రూ.39.40 లక్షలతో, 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో రూ.49.00 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మికాంతరెడ్డి, వైజె.అరుణ, లక్ష్మి రెడ్డి, పల్లెశారద, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, జయరాముడు, వై.వెంకటేశ్వర్లు, ఎస్‌ఇ పి.వి. శేషసాయి, ఎంఇ. షాకీర్, డిఇలు రాజశేఖర్, ఎఇలు దినేష్, కృష్ణలత, నాయకులు ఎన్.గోపాల్ రెడ్డి, బాలచంద్ర రెడ్డి, వీరయ్య, సాయి పాల్గొన్నారు



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని , మేయర్, కలెక్టర్

జగనన్నను దీవించండి : ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజారంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని దీవించాలని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హఫీజ్ ఖాన్ ప్రజలను కోరారు. కర్నూలు నగరంలోని 8వ వార్డ్ 21వ సచివాలయ పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ను ఆయన చేపట్టారు. కర్నూలు నగరం లోని వార్డు లో గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని వార్డులో ప్రజలు, చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వాటిని అక్కడే ఉన్న అధికారులకు తెలిపి వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గతంలో తెలుగుదేశం నాయకులు ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్దకు రావడం జరిగేదని, గెలిచిన తర్వాత పట్టించుకునేవారు కాదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన అందించే విధంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలు కూడా సంక్షేమ పథకాల వల్ల ఎంతో సంతోషంగా ఉన్నారని, గడప గడప కార్యక్రమంలో ప్రజలు చూపుతున్న ఆదరణ అభిమానానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. వచ్చే 2024 ఎన్నికలలో కూడా వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వక్స్ బోర్డు జిల్లా సభ్యుడు అబ్రార్, పార్టీ నాయకులు షాకీర్, ఫరూఖ్, యూసుఫ్ , బాసిత్, శ్రీను, ముస్తాక్, ఇమ్రాన్, హుసేన్, మున్సి పల్ డిఇ గోపాలకష్ణ, ఎఇ రాచయ్య ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

సమస్యల పరిష్కారానికే గడపగడపకు: ఎమ్మెల్యే సుధాకర్

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే గడపగడపకు వస్తున్నామని కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ అన్నారు. కర్నూలు మండలం, ఈ. తాండ్ర పాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్య క్రమాన్ని స్థానిక వైసిపి నాయ కులతో కలిసి ఆయన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కోడు మూరు ఎమ్మెల్యే కి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. సంక్షేమ పథకాల బుక్ లెట్స్ ను లబ్ధి దారులకు అందించారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ఇళ్ల వద్దకే పథకాలు వచ్చేలా జగనన్న పాలన సాగుతోందని అన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు సంక్షేమ పథకాలు ఆగవని తెలిపారు. జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మరొక్కమారు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వాసు,జెడ్పిటిసి ప్రసన్న కుమార్,వైస్ ఎంపీపీ నేహేమ్యా వెంకటేశ్వర రెడ్డి, కోడుమూరు నియోజకవర్గం బెస్త జయరామ్, భాస్కర్, శ్రీను, బోయ జయరామ్, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్ , మండల అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్



ప్రజా పరిరక్షణ సమితి నేతకు సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కె. బలరాంను శనివారం తిరుపతిలో ఎస్‌వి. యూనివర్సిటీలో ఘనంగా సన్మానించారు. ప్రొఫెసర్ గోవింద్ , లీల ప్రింటర్స్ మధు, మాదిగ సంఘం జిల్లా అధ్యక్షులు శరవణ, కురువ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగాకె.బలరాం మాట్లాడుతూ తమ సమితి ఆధ్వర్యంలో అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



కారుణ్య నియామక పత్రాల అందచేత

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : నగర పాలక సంస్థలో పని చేస్తూ ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. వారి కుటుంబాల్లో కారణ్య నియమాల కింద నగర పాలక సంస్థ ఉద్యోగావకాశాలు కల్పించింది. 2019వ సంవత్సరంలో ఎన్‌పిహెచ్ వర్కర్‌గా పనిచేస్తూ మృతి చెందిన బి.రేవన్న, ఆయన కుమారుడు బి.ఓంప్రకాష్‌కు అలాగే 2021వ సంవత్సరంలో పిహెచ్ వర్కర్ గా పనిచేస్తూ మృతి చెందిన ఎం.రామంజనేయులు, ఆయన సతీమణి ఎం.దానమ్మలకు అదే పోస్టులను ఇచ్చారు. వారికి మేయర్ బివై. రామయ్య ఆయన క్యాంపు కార్యాలయంలో నియమక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారితో మేయర్ మాట్లాడుతూ విధులను బాధ్యతతో నిబద్ధతతో నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ. మన్సూర్, సినియర్ అసిస్టెంట్ ఇస్మాయిల్, జుమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం పదిలం : ఎఒ

ప్రజాశక్తి సి బెళగల్



ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎఒ మల్లేష్ కుమార్ అన్నారు.శనివారం ముడుమాలలో మిరప, ఉల్లి, శనగ, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఇక్కడే విచక్షణరహితంగా మందులు, ఎరువులు వాడకం వలన భూమి సారవంతం కోల్పోయి పంటలకు పోషకాలు నిలుపుదల చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



నియంతృత్వం..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకూ నిర్బంధాలు, అణచివేత విధానాలను అవలంభించింది. దాన్ని తాజాగా నియంతృత్వం వైపు అడుగులు వేసింది. జిఒ 1 ద్వారా అధికారపక్షం మినహా అందరి గొంతు నొక్కేందుకు పూనుకుంది. స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచడానికి బ్రిటిష్ పాలకులు 1881లో తీసుకు వచ్చిన భయంకరమైన చట్టాన్ని ఆధారంగా తీసుకుని ఈ జిఒను తీసుకురావడం కంటే నియంతృత్వానికి మరో నిదర్శనం కనిపించదు అనడంలో సందేహం కూడా ఏ మాత్రం అవసరం లేదు. భావప్రకటన స్వేచ్ఛకు, పౌరహక్కులకు ఈ జిఒ విఘాతం కలిగించేలా ఉందని అధికార పార్టీ మినహా అన్ని పార్టీల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. నిరసనలు, ధర్నాలు, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే సమావేశాలన్నీ ఎప్పటి నుండో రోడ్డు పైనే నిర్వహించేవారు. నిజానికి వస్తే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రజా సంకల్ప యాత్రే ప్రధాన కారణం. ఆ కార్యక్రమంలో సభలు, సమావేశాలన్నీ రోడ్డు పైనే సాగాయి. ఇప్పుడు మాత్రం తమకు రోడ్లపై సమావేశాలు అవసరం కూడా లేదు అన్నట్లుగా వాటిపై నిషేదాన్ని విధించారు. దాంతో ప్రతిపక్షాలకు, వామపక్షాలకు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే ఆస్కారం లేకుండా చేయాలనేదే అధికార వైసిపి నేతల కుట్ర అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ యాత్ర, లోకేష్ యువగళం పాదయాత్రలను దెబ్బతీసేందుకే ఈ జిఒ ఇచ్చినట్లు ఆ పార్టీల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఈ జిఒను వ్యతిరేకిస్తూ ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళనలు మొదలయ్యాయి. వామపక్షాలు, టిడిపి, జనసేన నాయకులు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిఒ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఈ జిఒను రద్దు చేయకపోతే భవిష్యత్తులో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.



'నకిలీ'పై పోరు : నకిలీ విత్తనాలు, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పోరు మొదలైంది. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల బాధిత రైతులు, రైతు సంఘాల నాయకులు కర్నూలు ధర్నా చౌక్‌లో మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సిపిఎం, టిడిపి, జనసేన, బిఎస్‌పితో పాటు పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60వేలు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు విక్రయించిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్నా వేదికగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాయలసీమ బంద్ చేపడతామని హెచ్చరించారు.

అవీ..ఇవీ..అన్నీ..

ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న సుబ్బయ్య 11వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరులో నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అర్ధరాత్రే నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మందుబాబులు తెగ తాగేశారు. రెండు రోజుల్లోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.17కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. పలు ప్రజా సంఘాల డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు.

పేదల సొంతింటి కల సాకారం

- మంత్రులు అంజాద్ బాషా, ఆది మూలపు సురేష్
- నంద్యాలలో టిడ్కో గృహ సముదాయం ప్రారంభం



టిడ్కో గృహ సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు అంజాద్ బాషా, ఆదిమూలపు సురేష్ తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో పేదల సొంతింటి కల సాకారమయిందని, అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సిఎంగా చేసుకుందామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ భాష, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులు స్వాధీనం చేసుకుని ఉంటే 20 సంవత్సరాల పాటు బ్యాంకులో లోను కట్టుకోలేక అల్లాడేవారని అన్నారు. నంద్యాలలో పది వేల టిడ్కో ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజలకు ఇళ్లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఇవ్వలేని ఆస్తిని సిఎం జగన్మోహన్ రెడ్డి రూ.10 లక్షల విలువగల ఆస్తిని ఇండ్ల రూపంలో ఇస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పురపాలక శాఖ మంత్రి మాట్లాడుతూ గత పాలకులు మొండి గోడలకే వదిలేసిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించి పేదలకు ఇళ్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. నంద్యాలలో పదివేల ఇల్లు కట్టడానికి శ్రీకారం చుట్టామని, జూన్‌లోగా లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. జగనన్న నగర్ కాలనీలలో ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేస్తామన్నారు. ఒకాయన ఇది చివరి ఎన్నికలని, ఒక అవకాశం ఇవ్వాలని ప్రజల ముందుకు వస్తుంటే ఇంకో ఆయన జగన్‌ను సిఎం కానివ్వనని శబద్ధం చేస్తున్నారని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి కాకుండా ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. ఒక్క చోట కూడా గెలవలేని వ్యక్తి పవన్ కళ్యాణ్ ఈసారి నాలుగు చోట్ల నిలబడతాడేమోనని, అన్ని చోట్ల ఓడిపోతాడని ఇలాంటి వ్యక్తులు సిఎంను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సిఎం పేదలకు ఇళ్లను కేటాయిస్తూ వారం రోజులు ముందుగానే సంక్రాంతి పండగను తెచ్చారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. పేదలకు ఇస్తున్న గృహాలలో లే అవుట్‌తోపాటు మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పండగ వారం రోజులు ముందే వచ్చినట్లు ఉందని, లబ్ధిదారుల కళ్ళలో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు. మా బాబాయ్ కలగన్నాడు అందుకే ఇల్లు కట్టించాడని పేదల నుండి రూ.7 లక్షలు కట్టించుకొని రియల్ ఎస్టేట్ చేయాలని చూశారని పరోక్షంగా భూమా బ్రహ్మనంద రెడ్డిపై విమర్శలు గుప్పించారు. టిడ్కో గృహాల్లో శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి కేబుల్ కనెక్షన్ ఇస్తామని చెప్పారు. అనంతంర టిడ్కో చైర్మన్ జమ్మాన్ ప్రసన్న కుమార్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా తదితరులు మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు మంత్రులు అంజాద్ బాషా, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల తాళాలు, రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మునిసిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి, టిడ్కో డైరెక్టర్‌లు, ఎస్ఈ రాజశేఖర్, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. శనివారం నంద్యాలలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో యేసురత్నం అధ్యక్షతన పార్టీ శాఖ కార్యదర్శులు, మండల, పట్టణ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల పైన ధరలు విపరీతంగా పెంచేసి భారాలు మోపిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెబుతూ దివాలా తీస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు లేక ఉపాధి కరువై దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం పెరిగిపోయిందని చెప్పారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నా రని, రైతులకు గిట్టుబాటు ధర చెల్లించక విద్యుత్ సవరణ చట్టాన్ని ఆమోదిస్తూ రైతుల పైన విద్యుత్ భారాన్ని మోపుతున్నారని అన్నారు. దేశంలో దళితులపై, మైనార్టీలపై దాడులు పెరిగాయని తెలిపారు. ప్రజలను సమస్యల నుండి పక్కదారి మళ్లించే విధంగా మతోన్మాద విధానాలను అవలంభిస్తుందన్నారు. రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం ప్రత్యేక హోదా విషయంలో తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తుందని, జగన్ ప్రభుత్వం ప్రజలపైన విద్యుత్ భారాలు పెద్ద ఎత్తున మోపుతుందని దానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. చెత్త, ఇంటి పన్నుల భారం ప్రజలపై మోపుతుందన్నారు. పెద్ద ఎత్తున ప్రజలను కదిలించి ప్రజావ్యతిరేక విధానాలపైన ఆందోళన చేయాలని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, నాగేశ్వరరావు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్

పల్లేటి లక్ష్మీ కులశేఖర్ నాటక రచన విశిష్టమైనది

- దూరదర్శన్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.అనంత పద్మనాభ రావు



పల్లేటి లక్ష్మీ కులశేఖర్‌కు విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం 50 వేల నగదు అందిస్తున్న ఎమ్మెల్యే శిల్పా తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల

పల్లేటి లక్ష్మీ కుల శేఖర్ నాటక రచన విశిష్టమైనదని దూరదర్శన్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.అనంత పద్మనాభ రావు పేర్కొన్నారు. అజోవిభో కందాళం ఫౌండేషన్, కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల సంయుక్త నిర్వహణలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం అందుకోబోతున్న ప్రముఖ నాటక రచయిత పల్లేటి లక్ష్మీ కులశేఖర్ సాహితీ కృషిపై ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్ప జోస్యుల సత్యనారాయణ, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ నిర్వహణలో, వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన సమాలోచన సదస్సు జరిగింది. సభలో డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి లక్ష్మీ కుల శేఖర్ నాటక రచనా జీవితం గురించి విశ్లేషించారు. పల్లేటి రేడియో నాటికల గురించి మాజీ దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్. ఆర్. అనంత పద్మనాభ రావు, పల్లేటి పౌరాణిక నాటకాలు గురించి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, చారిత్రక నాటకాల గురించి డాక్టర్ గోపాలకృష్ణ శాస్త్రి, సాంఘిక నాటకాల గురించి డాక్టర్ సాయి ప్రసాద్, సామాజిక దృక్పథంపై రెడ్డి శేఖర్, నాయక ప్రతి నాయకులపై డాక్టర్ చింతకుంట శివారెడ్డి ప్రసంగించారు. అనంతరం పల్లేటి లక్ష్మీ కులశేఖర్ సాహితీ కృషిపై ఫౌండేషన్ ప్రచురించిన ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు.

పల్లెటి లక్ష్మీ కులశేఖర్ కు విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కార ప్రదానం

ప్రముఖ నాటక సాహితీవేత్త కందిమల్ల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ రచయితలు ఇనాయతుల్లా, డాక్టర్ అక్కిరాజు, సుందర రామకృష్ణ పల్లెటి లక్ష్మీ కులశేఖర్ నాటక సాహిత్య కృషిపై ప్రసంగించారు. కడపకు చెందిన పల్లెటి లక్ష్మీ కులశేఖర్‌కు విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం, 50 వేల నగదు బహుమతి అజో విభో కందాళం ఫౌండేషన్ తరపున ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పాజోస్యుల సత్యనారాయణ, కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కష్ణ అందజేసి ఘనంగా సత్కరించారు.

ఆలోచింపచేసి అలరించిన నాటక ప్రదర్శనలు

అద్దేపల్లి ఆరాధ్యుల ఆర్ట్స్ తెనాలి సంస్థ, అద్దేపల్లి లక్ష్మణ శాస్త్రి దర్శకత్వంలో, భాస్కర చంద్ర రచించిన థాంక్స్ ఫర్ ద పీఎం సాంఘిక నాటిక, సాయి ఆర్ట్స్, కొలకలూరు, గుంటూరు జిల్లా సంస్థ గోపరాజు విజయ్ దర్శకత్వంలో ప్రేమతో నాన్న నాటికను ప్రదర్శించారు. నటీనటుల సజీవ నటనతో, చక్కటి సంభాషణలతో, నేపథ్య సంగీతంతో సన్నివేశాలు రక్తి కట్టించి నాటకాలు ఆద్యంతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని అలరించాయి.



మృతి చెందిన విద్యార్థి మహేష్

బీ ఫార్మసీ సీటు రాలేదని..

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - పాములపాడు

బీ ఫార్మసీ ప్రభుత్వ సీటు రాలేదని మండలంలోని ఇస్కాల గ్రామానికి చెందిన విద్యార్థి మహేష్ (18) ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నితో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. ఇస్కాల గ్రామానికి చెందిన చాకలి లింగస్వామికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుమారుడు మహేష్ ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎంసెట్ రాశాడు. బీఫార్మసీ చదవాలని ఎంతగానో ఆశపడ్డాడు. ఇటీవల కాలంలో కౌన్సిలింగ్‌కి వెళ్ళగా గవర్నమెంట్ బీ ఫార్మసీ సీటు రాకపోవడంతో తీవ్ర మనస్థాపానాకి గురయ్యాడు. నిరుపేద కుటుంబం కావడంతో పాటు కుటుంబంలో ఇద్దరు చెల్లెలు ఉండడంతో బీ ఫార్మసీ చదవలేనని, ప్రైవేట్ కాలేజీలో పేమెంట్ సీటుకు ఫీజు కట్టే ఆర్థిక స్థోమత లేదని మదన పడుతూ ఉదయం ఇంట్లో అందరూ పొలానికి వెళ్లిపోయిన తర్వాత ఇంట్లో కొక్కానికి చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఉన్న ఒక్క కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.



మురుగునీరు గ్రామం వెలుపలకు వెళ్లేందుకు తీస్తున్న కాల్వ

మురుగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని అగర్త కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్యను ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పరిష్కరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆ కాలనీలో పర్యటించిన సమయంలో కాలనీవాసులు మురుగునీటి సమస్య పరిష్కరించాలని విన్నవించారు. ఆయన వెంటనే గ్రామ సర్పంచ్ బైరి విజయలక్ష్మి, వైసిపి నాయకుడు బ్రహ్మం, కార్యదర్శి మహమ్మద్ రఫీలకు సమస్యను పరిష్కరించాలని సూచించారు. శనివారం ఆ కాలనీలో కార్యదర్శి అరవింద నాయక్, విఆర్ఓ యువకాంతు వైసీపీ నాయకుడు బైరి బ్రహ్మం జెసిబి సహాయంతో డ్రైనేజీ కాల్వను తవ్వించి మురికి నీరును గ్రామం బయటకు మళ్ళించారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న మురికినీటి సమస్యను ఎమ్మెల్యే పరిష్కరించేందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పొదుపు మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - అవుకు

మండలంలోనిఉప్పలపాడు గ్రామంలో పొదుపు గ్రూపు మహిళలకు 41 యూనిట్ల ఆసిల్ జాతి కోళ్లను వైసిపి సీనియర్ నాయకుడు చల్లా సూర్యప్రకాష్ రెడ్డి చేతులమీదుగా పొదుపు ఎపిఎం గోపాల్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు మహిళలకు రూ.3150 విలువ కలిగిన 11 కోళ్లను ఇందులో ఎనిమిది పెట్ట కోళ్ళు, మూడు పుంజులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఎంపీడీవో అజాం ఖాన్, సీసీలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ** : స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల పొదుపు మహిళలకు ఎంపిపి బుడ్డా భాగ్యమ్మ పెరటి కోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా జీవనోపాధిపై దృష్టి పెట్టి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం శేఖర్, సి సి గంగన్న పాల్గొన్నారు.



ఉయ్యాలవాడ : కోళ్లను పంపిణీ చేస్తున్న ఎంపిపి బుడ్డా భాగ్యమ్మ

విద్యా వ్యవస్థలో డిజిటల్ సాంకేతిక విప్లవం

- వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో డిజిటల్ సాంకేతిక విప్లవం తీసుకొస్తున్నారని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతలాయపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాలరాజు ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న 18 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మొత్తం 608 ట్యాబులు వచ్చాయన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజనం, నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబటి చంద్ర మోహన్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ యాదవ్, మాజీ ఎంపిటిసి జయరామకృష్ణ యాదవ్, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను పంపిణీ వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



మాట్లాడుతున్న శంశుల్ హక్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ మైనార్టీ కార్యదర్శి శంశుల్ హక్ డిమాండ్ చేశారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైయస్ జగన్ కూడా పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలో వచ్చాక ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కోసమే జీవో నెంబర్ 1 తెచ్చారని విమర్శించారు. ఎపిలో ముస్లిం మైనార్టీ సబ్సిడీ లోన్లు ఎన్ని ఇచ్చారని ప్రశ్నించారు. ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. దుల్హన్ పథకం మీద ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని, తద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

రేషన్ పంపిణీని తహశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలో రేషన్ బియ్యం పంపిణీని తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెండ్ శనివారం పరిశీలించారు. బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీఆర్వో భార్గవి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ లెవల్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో రావూస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కర్నూలు నగరంలో శుక్రవారం జరిగిన శాప్ లీగ్ అథ్లెటిక్స్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్ 4-100 మీటర్ల పరుగుపందెంలో రావూస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి ద్వితీయ స్థానాన్ని సాధించారని కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు తెలిపారు. శనివారం రావూస్ కళాశాలలో విద్యార్థులు ఎస్.రాహుల్ భాష, బి.వెంకట పవన్‌లను ఆయన అభినందించి మాట్లాడారు. తమ కళాశాలలో అత్యుత్తమైన విద్యా బోధనతోపాటు క్రీడారంగంలో కూడా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మా విద్యార్థులు ఇద్దరు ఓపెన్ క్యాటగిరిలో పాల్గొని ద్వితీయ స్థానాలు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఈనెల 18న శ్రీకాకుళం స్కూల్ గేమ్ ఫెడరేషన్ స్టేట్ లెవెల్ వారు నిర్వహించు పోటీలో కూడా పాల్గొనబోతున్నారని చెప్పారు. ఈ ఇద్దరు విద్యార్థులకు కళాశాల ఫీజు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రోడ్డ సుంకయ్య, ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం



క్యాలెండర్ విడుదల చేస్తున్న నాయకులు

ప్రజానాట్య మండలి క్యాలెండర్ ఆవిష్కరణ

నంద్యాల : నంద్యాలలోని టి.నరసింహయ్య భవన్‌లో ప్రజానాట్యమండలి-2023 క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా కన్వీనర్ కోయలకొండ నాగరాజు, సీనియర్ కళకారులు తోట మద్దులు, బాల హుస్సేన్, వీరసేన, ఆరోగ్యం, సుధాకర్, బంగారం తదితరులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రాచీన కళలు కనుమరుగు అవుతున్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. కళాకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. కళాకారుల బాధలు సాంస్కృతిక శాఖ మంత్రి రోజాకు తెలుసునని, కళకారుల ఉపాధి కోసం ఆలోచించాలని, కళకారులకు ఇచ్చే రూ.3 వేలు పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచాలని, అంత్యోదయ బియ్యం కార్డ్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నంద్యాల కలెక్టరేట్ : నేడు జరిగే గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాలలోని గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, నేషనల్ డిగ్రీ కాలేజీ, ఎస్‌విఆర్. ఇంజనీరింగ్ కాలేజీ, రాజీవ్ గాంధీ మెమోరియల్ కాలేజీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అవుకు : అవుకు పట్టణంలోని చాకలిపేటకు చెందిన చాకలి మెట్టుపల్లి మద్దిలేటి (50) చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చాకలి మెట్టుపల్లి మద్దిలేటి తాగుడుకు అలవాటు పడి ఆరోగ్యం క్షీణించడంతో మానసిక పరిస్థితి సరిగా లేక ఉదయం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలోని సాంకేతిక గృహం ఆఫీస్ పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంబేద్కర్‌ను దూషించిన వారిని శిక్షించాలి

పాణ్యం : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను దూషించిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. రాయలసీమ విశ్వవిద్యాలయంలో సూపరింటెండెంట్ ఇస్మాయిల్ అంబేడ్కర్‌ను అవమానించడం తగదని, వెంటనే అతనిపై యస్‌సి, యస్‌టి చట్టం అమలు చేయాలని నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వెంకటాద్రి, ప్రతాప్, దేవ దత్తు, శివ కృష్ణ యాదవ్, రియాజ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

ఉయ్యాలవాడ : మండలంలోని గోవిందపల్లె మెట్ట వద్ద రూపనగుడి గ్రామానికి చెందిన రైతుల ట్రాన్స్‌ఫార్మర్ గుర్తుతెలియని దుండగులు శనివారం ఎత్తుకెళ్లారు. ఏఈ గురప్ప మాట్లాడుతూ ఈనెల 5న అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మెయిన్ సప్లై తొలగించి ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్ ఆయిల్ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. దీని విలువ 30 వేలు ఉంటుందని,పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు.

టిడిపి పాలనలోనే బిసిల అభివృద్ధి

బనగానపల్లె : టిడిపి పాలనలోనే బిసిల అభివృద్ధి సాధ్యమని టిడిపి బిసి సెల్ నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు బెస్త మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి కొండు చిన్న భూషన్న పేర్కొన్నారు. శనివారం టిడిపి ఆధ్వర్యంలో బిసి సాధికార సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బిసి నాయకులు బాల నాయుడు, వీరమ్మ గారి శ్రీనివాసులు, చిన్నరాజుపాలెం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వాసాపురం వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు

రుద్రవరం : రుద్రవరం సమీపంలో వెలిసిన వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని డిఎల్‌పిఒ ఆకస్మిక తనిఖీ

ఆళ్లగడ్డ : మండలంలోని ఎస్. లింగందిన్నె గ్రామ సచివాలయాన్ని శనివారం డిఎల్పిఒ జనార్ధన్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. నవరత్నాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను సచివాలయంలో విధిగా ప్రదర్శించాలన్నారు. ఎంపీడీవో సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మాధవస్వామికి సన్మానం

బనగానపల్లె : ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవస్వామి ఫ్యాప్టో నంద్యాల జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దస్తగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యా సమస్యల పట్ల నిరంతర పోరాటంలో ముందుండి నడిపిస్తున్న బి.మాధవ స్వామి ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాధవస్వామిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గడప గడపకు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రుద్రవరం

జగనన్న పాలనలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. శనివారం రుద్రవరం సచివాలయం-3 పరిధిలోని పడమటి వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసిపి సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, వైఎస్సార్సీపీ నాయకులు గంగిశెట్టి మద్దిలేటియ్య, బైరి బ్రహ్మం, దేవగుడి జాకిర్ హుస్సేన్, ఏరువా కృష్ణమూర్తి, కొల్లం పుల్లయ్య, బైరి శంకర్,వైసీపీ యువ నాయకులు సింగతల మహేశ్వర రెడ్డి, తహశీల్దార్ వెంకట శివ, ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** అవినీతి, వివక్షకు తావు లేకుండా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి అన్నారు. నంద్యాల మండలం బ్రాహ్మణ పల్లె గ్రామంలో 73వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ముక్కర సుదర్శన్ రెడ్డి, వైసిపి నాయకులు అడ్వకేట్ కృష్ణారెడ్డి, ప్రద్యున్న రెడ్డి, తేజ రెడ్డి, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** మండలంలోని అమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, పౌష్టిక ఆహారాన్ని పరిశీలించి, అంగన్‌వాడీ సిబ్బందిని అభినందించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో మోహన్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి. సర్పంచ్ మధుబాబు, రాజమోహన్ రెడ్డి, పాల్గొన్నారు.


పథకాలు వివరిస్తున్నఎమ్మెల్యే


అంగన్వాడి సెంటర్ం తనిఖీ చేసిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : టిడిపి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి రామేశ్వర రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి కృష్ణ రంగారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నందిపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన రెడ్డి సూచన మేరకు నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో శివ శంకర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, బూత్ కమిటీ మెంబర్లు, క్లస్టర్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బేతంచర్ల :** టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని రుద్రవరం గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, మండల సమన్వయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ చౌదరి పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు నాయుడుకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే జీవో 1ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో రేగటి భీమారెడ్డి, బేతంచెర్ల పట్టణ కమిటీ చైర్మన్ పున్నం సుధాకర్ రామ్మూర్తి, నంద్యాల మధు, బేతంచెర్ల పట్టణ బిసి సెల్ అధ్యక్షులు టైలర్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.


నందిపాడు గ్రామంలో..


నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వెలుగోడు

రైతు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపిపి లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎల్లాల కృష్ణుడు, రైతు సంఘం రైతు సంఘం అధ్యక్షుడు తెలుగు రమణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు యాదాటి నాగేంద్రుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు పార్లమెంటులో చట్టం చేయాలన్నారు. విద్యుత్ సంస్కరణ నుంచి వ్యవసాయ రంగాన్ని మినహాయించాలని, ఢిల్లీ రైతుపోరాటంలో మరణించిన రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులువేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సంవ త్సరం ఖరీఫ్ రబీలో అతివష్టి ,అనావష్టి వల్ల ,కల్తీ విత్తనాల వల్ల నష్టపోయిన పంటలఅన్నిటికి పంటలు బీమా వర్తింపజే యాలని, రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.


క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో .. స్టేడియం నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నంద్యాల : నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్టేడియం నిర్మాణం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం అనేకమంది విద్యార్థులు, యువకులు పోలీస్, ఆర్మీ తదితర ఉద్యోగ ఉపాధి కోసం వ్యాయామ శిక్షణతో పాటు జిల్లాస్థాయి క్రీడలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఖేల్ ఇండియాలో భాగంగా నంద్యాలలో రూ.50 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్మించాలని అధికారులు, రాజకీయ నాయకులు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకో వాలని, ఇతర ప్రభుత్వ స్థలాలలో నిర్మించాలని కోరారు. ప్రజా, విద్యార్థి, యువజన సంఘాలు, పార్టీల నాయకులు కూడా వ్యతిరేకించి కళాశాల మైదానాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, సుమంత్,


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్

ఉపాధి పనులు కల్పిస్తాం వలసలు వెళ్లొద్దు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న కూలీలందరూ తొందరపడి వలసలు వెళ్ళవద్దని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పిస్తామని ఏపీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామానికి వెళ్లి ఉపాధి కూలీలతో వారు మాట్లాడుతూ ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో వెంటనే ప్రారంభిస్తామన్నారు. పనులు కావాల్సిన ప్రతి ఒక్కరూ సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌కు డిమాండ్ దరఖాస్తులు ఇవ్వాలన్నారు. దరఖాస్తులు ఇచ్చిన వెంటనే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలను విడిచి ఎవరు కూడా వలసలు వెళ్ళరాదని గ్రామాల్లో పనులు కల్పిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో ఇప్పటికే కూలీలకు సరిపడా పనులను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు కూడా సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లింగస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యాణ్ కుమార్ ఉన్నారు. **ఆత్మకూర్ :** ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తామని వలసలు వెళ్ళవద్దని ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. శనివారం నాడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారుల సమావేశాన్ని నిర్వహించి గ్రామాలలో తక్షణమే ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీ ఎస్ ఏపీడీ అన్వరా బేగం, ఏపీవో నాగమ్మ, సమావేశములో టెక్నికల్ అసిస్టెంట్‌లు , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న ఎపిఒ

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

మార్చి 24వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపిడిఒ వెంకటరమణ లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలంలోని ప్రాతకోట, ఘణపురం గ్రామాలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. ప్రాతకోట గ్రామం లోని ఇళ్ల మంజురైన లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇళ్లు మంజురైన ప్రతి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఘణపురం గ్రామంలో జగనన్న కాలనీని సందర్శించారు. ఎందుకు ఇక్కడ ఇళ్లు నిర్మాణం చేపట్టడం లేదని ఎంపిడిఒ లబ్ధిదారులను ప్రశ్నించారు. స్థలంలో నీళ్ళు నిల్వ ఉంటాయని పునాదులు తీసుంటే నీళ్ళు పడుతున్నాయని అందువల్లే నిర్మణం చెపట్టలేకపోతున్నా మని లబ్ధిదారులు సమధానం ఇచ్చా రు. తహశీల్దార్ భారతి, ఇఒఆర్‌డి పుల్లయ్య,పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఎం శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ, పిఎస్ కార్యదర్శులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో వాసుదేవ గుప్త, తహశీల్దార్ ఉమారాణి, హౌసింగ్ ఏఈ సుంకిరెడ్డిలు లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలంలోని పెద్దదేవళాపురంలో వారు పర్యటించి జగనన్న కాలనీ లబ్ధిదారులతో మాట్లాడారు. ఏపీవో నాగర్జున, పంచాయతీ సెక్రెటరీ రామచంద్రుడు,వర్క్ ఇన్స్పెక్టర్ హరీశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని ఎంపిడిఒ మధుసూదనరెడ్డి లబ్ధిదారులను సూచించారు. శనివారం పేరూరు సచివాలయ పరిధిలోని బి.నాగిరెడ్డి పల్లె గ్రామంలో జగనన్న కాలనీలో లేఅవుట్లను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో నాడు-నేడు పనులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పిఆర్ ఏఈ వెంకట రాముడు, కార్యదర్శి శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడతున్న అధికారులు

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పాములపాడు

కొత్త బానకచర్ల, పాత బానకచర్లల్లో సర్వే నంబర్ 465 డిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగ నాయకులు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రమేష్ బాబు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో మూడు గ్రామాల ప్రజలతో బస్టాండ్ నుండి ర్యాలీగా స్థలానికి వెళ్లి అక్కడ జెండాలు పాతి, గుడిసెను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రెవెన్యూ అధికారులు అక్రమ ంగా ఈసర్వే నంబర్ పైన ఉన్న భూమిని ఇతరుల పేరుపైన చేశారని ఆరోపిం చారు. గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని అన్నారు.


సిపిఐ ఆధ్వర్యంలో బానకచర్లలో గుడిసెలు


బోటు నిర్వహకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ నాగర్జున

అనుమతితో బోట్లు నడపాలి: ఎస్ఐ

ప్రజాశక్తి - పగిడ్యాల

అనుమతులు లేనిదే శ్రీశైలం బ్యాక్ వాటర్‌పై బోట్లు నడుపరాదని ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున బోటు నిర్వహకులకు హెచ్చరించారు. శనివారం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో బోటు నిర్వహకులకు కౌన్సింలిగ్ ఇచ్చారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడారు. ఈ నెల 16 వ తేది నుంచి తెలంగాణలో సింగోటం జాతరకు నదిపై బోట్లులలో ప్రయాణాలు నిషేదించామన్నారు. అర్లపాడు,మూర్వకొండ ఘాట్ల నుండి జాతరకు ప్రయాణికులను తరలించారాదన్నారు. ముందస్తు జాగ్రతగా బోటు నిర్వహకులకు,చేపల వేటకు వేల్లే వారికి కౌన్సలింగ్ ఇచ్చామన్నారు. 14 మంది బోటు నిర్వహకులపై బైండవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ముగిసిన ఆక్యు పెంచర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - చాగలమర్రి

స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణంలో గత ఐదు రోజులుగా ఆవోపా మండల సంఘం అధ్యక్షుడు సుంకు రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్యుపెంచర్ వైద్య శిబిరం శనివారం ముగిసింది. రాజస్థాన్ కు చెందిన వైద్యులు రేవంత్ చౌదరి వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరం ముగింపు సందర్బంగా ఆవోపా మండల సంఘం అధ్యక్షులు సుంకు రాజేష్ ఆధ్వర్యంలో వైద్యులు రేవంత్ చౌదరి సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లక్ష్మణ బాబు, నాయకులు చెంచు సుబ్బారావు, బివి సుబ్రహ్మణ్యం, ఐడియా బాబు, నవత లక్ష్మీనారాయణ, జ్వాలా నరసింహులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాల బాధిత రైతులను ఆదుకోవాలి : సిపిఐ

ప్రశజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా పక్రుద్దీన్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయ ంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు పరిహారం చెల్లించేవరకూ పోరాటం చేసేందుకు ఈ నెల 9న 9న జిల్లా కార్యవర్గం జిల్లా సమితి సమావేశంలో తీర్మానించుకొని పోరాడేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కె రాధాకృష్ణ, వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఏ సుబ్బరాయుడు, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ లవన్న, పాల్గొన్న అధికారులు

మహా శివరాత్రి ఏర్పాట్లపై ప్రాథమిక సమావేశం

ప్రజాశక్తి - శ్రీశైలం

ఫిబ్రవరిలో జరగనున్న మహాశివరాత్రి ఏర్పాట్లపై ఇఒ లవన్న, స్థానిక తహసిల్దార్ రాజేంద్ర సింగ్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి, మండల ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సోమశేఖరయ్య, అధికారులతో శనివారం నాడు ప్రత్యేక ప్రాథమిక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇఒ మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాలకు అధికారులు, సిబ్బంది విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గత సంవత్సరం మహాశివరాత్రి ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించిన డాక్యుమెంటరీని పరిశీలించారు. పాదయాత్రగా వచ్చే భక్తులకు కల్పించవలసిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 11వ తేదీ నుండి 21 వరకు 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి.

దర్గా స్థల వివాదాన్ని పరిష్కరిస్తాం : డిపిఒ

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని దర్గా ముందు గల స్థలం వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని డిపిఓ శ్రీనివాసులు అన్నారు. దర్గా ముందు స్థలాన్ని దర్గా నిర్వాహకులకు, గ్రామ నివాసి రామేశ్వర్ రెడ్డి పరస్పరం వివాదం సమస్యతో తరచూ గొడవపడే పరిస్థితి ఉందని ఈ సమస్యను పరిష్కరించడానికి డిపిఓ ఆర్ఎస్ రంగాపురంకి వచ్చి దర్గా దగ్గర ఉన్న స్థలంపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా డిపిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ దర్గా ముందు ఉన్న స్థలాన్ని సర్వే చేయించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డి నాయక్, పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిపిఒ

షాపులు కూల్చక ముందే స్థలాలు చూపించాలి

- డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్



షాపులు కూల్చడానికి ముందే చిరు వ్యాపారస్తులకు స్థలాలు చూపించాల్సిన బాధ్యత మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి లేదా అని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి శనివారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. పట్టణంలోని కర్నూలు రైల్వే గేట్లు దగ్గర గుజిరి ఏరియాలో, నంద్యాల రైల్వే గేట్లు దగ్గర బేతంచేర్ల సర్కిల్ ఏరియాల్లో ఎన్నో ఏళ్ళుగా షాపులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తూన్న వారి షాపులను జెసిబి లతో ఎటువంటి ప్రత్యామ్నాయం చూపించకుండా కూల్చేయడంతో వారు రోడ్డున పడ్డారని అన్నారు. బాధితులకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ స్థలాలను చూపించాలని సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్ష ములో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి స్థలాలను చూపించి ప్రత్యామ్నాయం చేస్తామని సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

జాతీయ లోక్ ఆదాలత్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఫిబ్రవరి నెలలో జరగనున్న జాతీయ లోక్ అదాలకు జయప్రదం చేసేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి రఘునాథ్ అన్నారు. శనివారం నాడు కోర్టు ఆవరణంలో న్యాయవాదులు పోలీస్ అధికారులు మున్సిపాలిటీ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ కాదగ్గ అన్ని క్రిమినల్ కేసులు సివిల్ కేసులు మున్సిపాలిటీ ప్రాపర్టీ టాక్స్‌లు తదితర కేసులకు సంబంధించి కక్ష దారులకు అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో ఆత్మకూరు సీఐ సుబ్రహ్మణ్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాబు రాజేంద్రప్రసాద్, గవర్నమెంట్ న్యాయవాది సుధాకర్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల పథకాలను అమలు చేయాలి : ఆవాజ్ కమిటీ

ప్రజాశక్తి - నందికొట్కూరు

ముస్లిం మైనారిటీల పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆవాజ్ కమిటీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ రహిమాన్ పేర్కొన్నారు. ఈనెల 8, 9, తేదీన గుంటూరులో జరిగే రాష్ట్ర రెండవ మహాసభలకు వెళ్లేముందు శనివారం ఆయన మాట్లాడారు. మహాసభలలో దేశంలో దళితులు, ముస్లిం మైనారిటీలు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడుల గురించి మహాసభల వేదికపై నుంచి తమ వాణి వినిపిస్తామని అన్నారు. మహాసభలకు నందికొట్కూరు నుంచి జిల్లా అధ్యక్షులు అబుబక్కర్, జిల్లా సహాయ కార్యదర్శి మహబూబ్ బాషా, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా వెళ్తున్నట్లు తెలిపారు.


ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ రాజేష్ , కమిషనర్

జగనన్న కాలనీలో మున్సిపల్ చైర్మన్ పర్యటన

ప్రజాశక్తి-డోన్

డోన్ మున్సిపాలిటీ పరిధిలోని దొరపల్లె జగనన్న కాలనీలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ప్రధాన రహదారులకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. మొత్తం 3330 ఇళ్లలో మార్చి 22 నాటికి కనీసం 1600 ఇళ్లను పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో డోన్ మున్సిపాలిటీ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. బిల్లుల రాని లబ్ధిదారులు చైర్మన్ దృష్టికి తెస్తే తొందరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ డీఈ నాగభూషణ రావు, కౌన్సిలర్ నాగేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో మహ్మద్ బేగ్

విద్యార్థుల భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

: డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపి స్తే చర్యలు తప్పవని డిప్యూ టీ డిఇఒ మహమ్మద్ బేగ్ హెచ్చరించారు. మం డలంలోని చిన్నవంగలి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని తెలియజేశారు. విద్యార్థుల హాజరును బట్టీ ఆహార పదార్థాలు తయారు చేయాలన్నారు. నాణ్యమైన కోడిగుడ్లను మాత్రమే విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించి ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు రాస్తున్న ఎస్-1 పరీక్షలను పరిశీలించారు. నాడు-నేడు కింద చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో అనురాధ, ప్రధానోపాధ్యాయులు జీవయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగబడి : ఎడిఎ


రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ

ప్రజాశక్తి - పాములపాడు

రైతులు తక్కువ పెట్టుబడితో అదిగదిగబడి పొందాలని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ సూచించారు. శనివారం మండలంలోని ఇస్కాల గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో ఎడిఎ, జిల్లా వనరుల కేంద్రం ఏవో హేమలత, మండల ఏవో పనిశ్వర్ రెడ్డి పాల్గొని రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలి, ఎఇఒ, మద్దిలేటి గ్రామ వ్యవసాయ సహాయకులు గోవర్ధన్ ఆచారి రైతులు పాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి ఆదాయం రూ.3.11 లక్షలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి రూ.3,11,475ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండు రంగారెడ్డి, చైర్మన్ బి సీతారామ చంద్రుడు శనివారం తెలిపారు. ముక్కోటి ఏకాదశికి స్వామి అమ్మవార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మద్దిలేటి స్వామి, జయకృష్ణ పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వేకి సహకరించండి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూ సర్వేకి రైతులు సహకరించాలని తహశీల్దార్ ధోని ఆల్ ఫ్రెండ్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తుమ్మలపెంట, కలవటాల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో విఆర్వో ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

పంఛన్లు అందజేత

ప్రజాశక్తి - నందికొట్కూరు

పట్టణంలోని పారడైజ్ ఫంక్షన్ హాలు నందు 11,12,13,14వ సచివాలయాల పరిధిలో వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పెంచిన పెన్షన్ల నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ విజయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు అబ్దుల్ రావుఫ్, చింత లక్ష్మి దేవి వీర బొమ్మ రూపా దేవి, కొండ్రెడ్డి విజయమ్మ, పాతకోట శాంతకుమారి, ఎం. సమీరా భాను మందాడి వాణి, దేశెట్టి సుమలత, వార్డు ఇన్చార్జిలు ఎం రవీంద్రారెడ్డి, రజిని కుమార్ రెడ్డి, పి రమేష్, వి ఆర్ శీను, తదితరులు పాల్గొన్నారు.

మహాజన సోషలిస్ట్ పార్టీ కన్వీనర్‌గా వెంకటసుబ్బన్న

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కో కన్వీనర్‌గా పూల వెంకటసుబ్బన్న ఎన్నికయ్యాడు. శనివారం నంద్యాలలో మహాజన సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ కన్వీనర్, కో కన్వీనర్లు నియామకంలో పాల్గొన్నారు. జిల్లా కో కన్వీనర్‌గా ఎన్నికయైన పూల వెంకటసుబ్బన్న మాట్లాడుతూ మహాజన సోషలిస్ట్ పార్టీ బహుజనుల రాజ్యం కోసం కృషి చేస్తుందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

కుక్కలు బాబోయ్... కుక్కలు

- భయ భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి

ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. చిన్నారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వి ప్యాలెస్ వీధి, గాయత్రి నగర్ వీధి, టీబీ రోడ్, టీచర్స్ కాలనీ, పడకండ్ల, ఆచారి కాలనీ తదితర కాలనీలలో పదుల సంఖ్యలో వీధి కుక్కలు ఉన్నాయి. రాత్రిపూట, తెల్లవారుజామున మోటార్ సైకిల్ పై వెళ్తున్న వారి వెంటపడి దాడి చేస్తున్నాయి. శనివారం ఉదయం ఎస్వి ప్యాలెస్ వీధికి చెందిన హుస్సేన్ బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి ముఖం, మోకాలిపై కరిచాయి. బాలుడిని తల్లిదండ్రులు వెంటనే ప్రభుత్వ వైద్యులకు తరలించి చికిత్స చేయించారు. వీధి కుక్కలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్ దృష్టి కూడా తీసుకెళ్లమన్నారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వీధి క్కులను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.